RNI-TELTEL/2017/72695

2 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్ | ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :179 | వెల:3 రూ/- | www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

- సీట్లపై ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో పోదాం
- ఆ ప్రక్రియను వీలైనంత త్వరలో ముగించేద్దాం
- ముంబైలో ఇండియా కూటమి నేతల తీర్మానం
- 3 తీర్మానాలకు ఆమోదం.. 4 కమిటీల ఏర్పాటు
- 14 మందితో సమన్వయ కమిటీకి రూపకల్పన
- సీట్ల సర్దుబాటుపై నెలాఖరుకల్లా ఒక ఫార్ములా..
- రూపొందించాల్సిందిగా ఆ కమిటీకి దిశానిర్దేశం
- ఇండియా కూటమి గెలిచి తీరుతుందని ధీమా
- బీజేపీ గెలుపు అసాధ్యమన్న రాహుల్ గాంధీ
- సర్కారు నుంచి మరిన్ని దాడులకు సిద్ధం కండి
- కూటమి నేతలకు మల్లికార్జున ఖర్గే హెచ్చరిక
- తెలంగాణలోనూ కర్ణాటక సీన్ రిపీట్: రాహుల్



## కలిసికట్టుగా పోరాడుదాం..

# గెలుద్దాం

హైదరాబాద్(శుభ తెలంగాణ): : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సాధ్యమైనంతవరకూ కలిసే పోరాడాలని.. తక్షణమే వివిధ రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటు ప్రక్రియను ప్రారంభించి, ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరించి ఆ ప్రక్రియను వీలైనంత త్వరలో ముగించాలని 'ఇండియా' కూటమిలోని విపక్షాలు నిర్ణయించాయి. మోదీ సర్కారును దించడమే లక్ష్యంగా.. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో రెండు రోజులపాటు సమావేశమైన కూటమి నేతలు శుక్రవారంనాటి భేటీలో ఈమేరకు మూడు తీర్మానాలను ఆమోదించారు. సీట్ల సర్దుబాటుకు సంబంధించి 14 మంది సభ్యులతో కూడిన కూటమి సమన్వయ కమిటీతోపాటు.. మరో నాలుగు కమిటీలను ఏర్పాటు చేసుకున్నారు. తామంతా కలిసి బీజేపీని

వివరాలు 2లో..

## గాంధీజీ మార్గంలో

# తెలంగాణ

### నాడు రాష్ట్ర ఉద్యమంలో, నేడు పాలనలో జాతిపితనే స్ఫూర్తి..

### వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో సీఎం కేసీఆర్



హైదరాబాద్(శుభ తెలంగాణ): గాంధీజీ చూపిన అహింసా మార్గంలో, రాజ్యాంగ పరిధిలో ఉద్యమించడం వల్లనే తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారమైందని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్నారు. గతేడాది ప్రారంభమైన భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా హెచ్‌ఐసీసీలో నిర్వహించిన సమావేశంలో సీఎం ప్రసంగించారు. 'ఒకప్పుడు తెలంగాణ ఉద్యమం అంటే హింసాత్మక ఆందోళనలు మాత్రమే అన్న అభిప్రాయం ఉండేది. టీఆర్ఎస్ పార్టీని స్థాపించినప్పుడు అహింసాయుతంగా రాజ్యాంగపరిధిలోనే ఉద్యమించి విజయం సాధిస్తామని నేను నిండు మనసుతో స్పష్టంగా ప్రకటించాను. మొదట కొందరు నాతో ఏకీభవించలేదు. కానీ రానురాను అందరూ నేను ఎంచుకున్న మార్గమే సరైందని అంగీకరించి వెంట నడిచారు. ప్రాణాన్ని పణంగా పెట్టయినా సరే లక్ష్యాన్ని సాధించాలి తప్ప అహింసామార్గాన్ని వీడకూడదని నేను నిర్ణయించుకున్నాను. ఆ నేపథ్యంలో నుంచి వచ్చిందే ఆమరణ నిరాహార దీక్ష ఆలోచన. ఈ విధంగా గాంధీజీ మార్గంలో వెళ్లటం వల్లనే రాష్ట్ర సాధన సాధ్యమైంది' అని కేసీఆర్ తెలిపారు. జాతీయోద్యమ చరిత్రను, ఆదర్శాలను నేటి తరానికి తెలియచేయాలన్న



లక్ష్యంతోనే గత సంవత్సరం వజ్రోత్సవ ప్రారంభ వేడుకలను 15 రోజులపాటు నిర్వహించామన్నారు. 'ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పలు కార్యక్రమాల్లో అనేకమంది ఉత్సాహంగా పాల్గొన్నారు. 35 లక్షల మంది విద్యార్థులు, ఇతరులు గాంధీ చిత్రాన్ని చూసి ప్రభావితం

వివరాలు 2లో..

# వన్ ఎలక్షన్

## జమిలి ఎన్నికలపై కోవింద్ కమిటీ



- మాజీ రాష్ట్రపతి సారథ్యంలో నియమించిన కేంద్రం
- జమిలి సాధ్యాసాధ్యాలపై పరిశీలించనున్న కమిటీ
- న్యాయ నిపుణులు, పార్టీలతో సంప్రదింపులు
- కమిటీ గడువు, సభ్యులపై వెల్లడి కాని వివరాలు
- పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో జమిలి బిల్లు!
- అజెండాలో కీలకాంశాలు.. త్వరలో వెల్లడిస్తాం
- పార్లమెంటరీ మంత్రి ప్రహ్లాద్‌జోషి వ్యాఖ్యలు
- ఉభయసభల సంయుక్త భేటీ నిర్వహించే చాన్స్
- 12 రాష్ట్రాలతో కలిపి లోక్‌సభ ఎన్నికలు?
- ఈ జాబితాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

వివరాలు 2లో..



# ఆపరేషన్ ఆదిత్య

### నేటి ఉదయం 11.50కి పీఎస్ఎల్వీ-సీ57తో నింగిలోకి

### 23 గంటల 40నిమిషాల పాటు సాగే కౌంట్‌డౌన్ ప్రారంభం

### సూర్యుడిపై అధ్యయనానికి ఆదిత్య-ఎల్1 ప్రయోగం

### సౌర కరోనా, గాలులు, అయస్కాంత క్షేత్రాలపై శోధన

హైదరాబాద్(శుభ తెలంగాణ): మూన్ మిషన్ చంద్రయాన్-3 చారిత్రక విజయం సాధించింది. ఇక ఇప్పుడు సూర్యుడి వంతు. భానుడిపై పరిశోధనల నిమిత్తం ఇస్రో తొలిసారిగా చేపడుతున్న మరో ప్రతిష్ఠాత్మక ప్రయోగం ఆదిత్య-ఎల్ 1కు రంగం సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్(షార్)లో ఈ ప్రయోగానికి శుక్రవారం మధ్నాహ్నం 12.10

వివరాలు 2లో..

## ఆదిత్య ఎల్-1 ప్రయోగం కచ్చితంగా

# విజయవంతమవుతుంది



- చంద్రయాన్-3 విజయవంతం
- అదే స్ఫూర్తితో సూర్యుడిపై ప్రయోగాల కోసం ఆదిత్య ఎల్-1
- నింగిలోకి దూసుకెళ్లనున్న పీఎస్ఎల్వీ-సీ57 రాకెట్

వివరాలు 2లో..

# ఖమ్మంలో గులాబీ బేజారు



- తుమ్మల బీఆర్ఎస్‌ను వీడితే ఓటు బ్యాంకుకు భారీ గండి!
- జిల్లాలో పార్టీని బలోపేతం చేసింది ఆయనే.. 2014లో బీఆర్ఎస్‌కు 1.55లక్షల ఓట్లే
- తుమ్మల చేరాక 2018లో కారుకు 6.74 లక్షల ఓట్లు!.. టీడీపీ ఓట్లను మళ్లించిన మాజీ మంత్రి
- ఆయన గుడ్‌బై చెబితే కారుకు పంక్చరే.. ఇప్పటికే పొంగులేటి దూరం కావడంతో బలమైన దెబ్బ
- తుమ్మల నాగేశ్వరరావు సైతం కాంగ్రెస్‌లో చేరితే ఎన్నికల్లో జోష్!

వివరాలు 2లో..

## నిరుద్యోగ సమస్య పరిష్కారంలో మోడీ, కేసీఆర్ విఫలం



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ రాష్ట్రంలో, కేంద్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారని నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. భారతదేశంలో ఇండియన్ ఎలివేషన్స్ బలంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ

వివరాలు 2లో..

## సింగపూర్ దేశాధ్యక్ష పీఠంపై మనవాడు...

# ఎన్నికల్లో భారత సంతతి నేత ఘనవిజయం



- 2011 తర్వాత సింగపూర్ లో దేశాధ్యక్ష ఎన్నికలు
- 70.4 శాతం ఓట్లతో గెలుపొందిన ధర్మన్ షణ్ముగరత్నం
- గతంలో ఉప ప్రధానిగా వ్యవహరించిన షణ్ముగరత్నం

హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రపంచ దేశాల్లో భారత సంతతి వ్యక్తుల హవా కొనసాగుతోంది. సింగపూర్ దేశాధ్యక్షుడిగా భారత సంతతికి చెందిన ధర్మన్ షణ్ముగరత్నం ఎన్నికయ్యారు. 66 ఏళ్ల షణ్ముగరత్నం గతంలో ఆర్థిక శాఖ, విద్యాశాఖ మంత్రిగానూ,

వివరాలు 2లో..



## తెలంగాణలో కార్నింగ్ సంస్థ భారీ పెట్టుబడులు

- తెలంగాణలో రూ.934 కోట్లు పెట్టుబడి పెట్టనున్న కార్నింగ్ సంస్థ
- కార్నింగ్ సంస్థ పెట్టుబడులకు సంబంధించి కేటీఆర్ ట్వీట్
- 800 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్న మంత్రి

హైదరాబాద్(శుభ తెలంగాణ): :తెలంగాణలో మరో పెద్ద సంస్థ పెట్టుబ దులు పెట్టడానికి సిద్ధమైందని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. మెటీరియల్ సైన్సెస్‌లో అగ్రగామిగా ఉన్న కార్నింగ్ సంస్థ మన దేశంలో మొదటిసారి

వివరాలు 2లో..

# గాంధీజీ మార్గంలో తెలంగాణ

- మొదటి పేజి తరువాయి

అయ్యారు. జాతిపితను ఈతరానికి పరిచయం చేయడం సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమాన్నివిజయవంతం చేసినందుకు సమాచార పౌరసంబంధాల శాఖ, విద్యాశాఖ అధికారులు, సిబ్బందికి అభినందనలు' అని సీఎం చెప్పారు. మత సామరస్యం కోసం జీవితాంతం పోరాడిన గాంధీజీ చివరకు మతోన్మాదుల శక్తుల చేతుల్లోనే హత్యకు గురికావడం ఒక చారిత్రక విషాదమని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క భారతదేశంపైనే కాదు.. మొత్తం ప్రపంచంపై గాంధీజీ బలమైన ముద్ర వేశారని, మార్టిన్ లూథర్‌కింగ్ నుంచి నెల్సన్ మండేలా వరకు అనేక మంది ఉద్యమకారులకు గాంధేయవాదమే ఆదర్శంగా నిలిచిందని కేసీఆర్ గుర్తు చేశారు. జాతీయోద్యమ ఆశయాల వెలుగులోనే అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. తెలంగాణలో సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడంలో, రైతు కేంద్రంగా ప్రణాళికా రచన చేయడంలో, గ్రామీణ ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వెనక గాంధీజీ ప్రభావమే ఉన్నదని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

**సమైక్య పాలన ముద్దు అన్నారు**

'స్వాతంత్ర్య పోరాట కాలంలో బ్రిటీషు పాలనే బాగుందనే ప్రబుద్ధుల వంటివారు.. తెలంగాణ ఉద్యమకాలంలోనూ ఉండేవారు. వారు తెలంగాణ వద్దు సమైక్య పాలనే ముద్దు అని నిస్సిగ్గుగా ప్రకటిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చాలా చేశారు. మన చిత్తశుద్ధి ముందు వారి ప్రయత్నాలు విఫలం కాక తప్పలేదు. విచిత్రం ఏమిటంటే వాళ్లే నేడు మనకు తెలంగాణ ఉద్యమం గురించి పాఠాలు చెప్పడానికి సిద్ధపడుతున్నారు' అంటూ కేసీఆర్ విమర్శించారు. తెలంగాణ ఉద్యమం ఆదర్శవంతమైనట్టే.. తెలంగాణలో పరిపాలన కూడా స్వాతంత్ర్య పోరాట ఆశయాలకు అనుగుణంగానే ఉందని, వ్యవసాయ సంక్షోభాన్ని పరిష్కరించుకోగలిగామని చెప్పారు. 'గ్రామాలు సుసంపన్నంగా మారుతున్నాయి. ప్రజలందరికీ మంచినీళ్లు సైతం ఇంతకాలం ప్రభుత్వాలు ఇవ్వలేకపోయాయి. కానీ తెలంగాణ రాష్ట్రం ఈ విషయంలో దేశానికే ఆదర్శంగా నిలిచిందని సగర్వంగా, సవినయంగా తెలియజేస్తున్నా' అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రజందరికీ సమ ప్రాధాన్యత ఇస్తున్నామని, సమీకృత సమ్మిళిత సమగ్ర అభివృద్ధి నమూనాతో ముందుకు పురోగమిస్తున్నామన్నారు.

**సీఎం కేసీఆర్ సతీమణికి అస్వస్థత**

హైదరాబాద్ సిటీ: సీఎం కేసీఆర్ సతీమణి శోభ అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబసభ్యులు ఆమెను సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి శుక్రవారం సాయంత్రం తరలించారు. సీనియర్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ ఎంవీ రావు నేతృత్వంలో శోభకు వైద్యసేవలందిస్తున్నారు. సీఎం సతీమణికి పలు వైద్య పరీక్షలు నిర్వహించామని ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా నిలకడగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కాగా, ఆస్పత్రికి వెళ్లిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ కవిత వైద్యులతో మాట్లాడి శోభ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కేసీఆర్, హరీశ్ రావు ఆస్పత్రి నుంచి వెళ్లిపోగా ఎమ్మెల్సీ కవిత మాత్రం తల్లి వెంట ఉన్నారు.

# నిరుద్యోగ సమస్య పరిష్కారంలో మోడీ, కేసీఆర్ విఫలం

- మొదటి పేజి తరువాయి

ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 70 స్థానాలకుపైగా సీట్లు వస్తాయన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలకు 12 కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం కేసీఆర్ మోసపూరిత ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వంలో దళితవర్గానికి చెందిన ఒక్క మంత్రి కూడా లేడన్నారు. హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఎంపీ ఉత్తమ్ ఈ కామెంట్స్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 90 పథకాలు పెడితే అందులో తొమ్మిది పథకాలు కూడా లబ్ధిదారులకు ఇవ్వడం లేదన్నారు ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి. నిరుద్యోగ సమస్య పరిష్కారంలో మోడీ, కేసీఆర్ విఫలమయ్యారని చెప్పారు. బీజేపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేక వస్తుందని గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించారని చెప్పారు. వచ్చే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్విప్ చేస్తుందన్నారు.కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల్లోనే నాలుగు హామీలు నెరవేర్చిందని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలు %దీ=ూ% ప్రభుత్వాన్ని గద్దె దించి.. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆత్రుతుగా చూస్తున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో నిశ్శబ్ద వాతావరణంలో కాంగ్రెస్ పార్టీ వే నడుస్తోందన్నారు.

# తెలంగాణలో కార్నింగ్ సంస్థ భారీ పెట్టుబడులు

- మొదటి పేజి తరువాయి

స్మార్ట్ ఫోన్ల కోసం గొరిల్లా గ్లాస్ తయారు చేసే ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది. ఈ మేరకు ఒప్పందం కుదిరినట్లు అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కేటీఆర్ తెలిపారు. గొరిల్లా గ్లాస్ తయారీ పరిశ్రమ పెట్టాలని కార్నింగ్ కంపెనీ నిర్ణయించిందని, ఇందుకోసం రాష్ట్రంలో రూ.934 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు కార్నింగ్ కంపెనీ తెలిపిందని కేటీఆర్ ట్వీట్‌లో పేర్కొన్నారు.మెటీరియల్ సైన్సెస్‌లో ప్రపంచ అగ్రగామిగా ఉన్న కార్నింగ్ సంస్థ భారత్‌లో మొదటిసారి స్మార్ట్‌ఫోన్ల కోసం గొరిల్లా గ్లాస్‌ను తయారు చేయడానికి తెలంగాణలో తయారీ ప్లాంట్‌ను నెలకొల్పాలని నిర్ణయించుకున్నందుకు సంతోషంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ పెట్టుబడులతో 800 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందన్నారు. స్మార్ట్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల తయారీలో ఇది వ్యూహాత్మక పెట్టుబడి అన్నారు.

# కలిసికట్టుగా పోరాడుదాం.. గెలుద్దాం

- మొదటి పేజి తరువాయి

సులభంగా ఓడించగలమన్న ధీమా వ్యక్తం చేశారు. భేటీ అనంతరం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఇండియా కూటమి కచ్చితంగా బీజేపీని ఓడిస్తుందన్న నమ్మకం తనకు ఉందని కాంగ్రెస్ యువరాజు రాహుల్‌గాంధీ ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. తామంతా (విపక్షాలు) కలిసి ఉంటే.. వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలవడం అసాధ్యమని ఆయన వ్యాఖ్యానించారు. "మా మధ్య కొన్ని విభేదాలు ఉండొచ్చు. కానీ, మేమంతా కలిసి ఇచ్చిపుచ్చుకునే ధోరణితో కలిసి పనిచేస్తాం" అని తేల్చిచెప్పారు. దేశ పురోగతిలో పేదలనూ నిమగ్నం చేసే స్పష్టమైన అభివృద్ధి పథాన్ని తమ కూటమి ప్రతిపాదిస్తుందని ఆయన స్పష్టం చేశారు.తాము నిలబడిన వేదిక దేశంలోని 60 శాతం మందికి ప్రాతినిధ్యం వహిస్తుందన్న విషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు. సమన్వయ కమిటీ ఏర్పాటు, సీట్ల సర్దుబాటు చర్యల వేగవంతానికి ఈ సమావేశంలో తాము రెండు పెద్ద నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిపిన రాహుల్.. అవి బీజేపీని ఓడించే శక్తిమంతమైన చర్యలని పేర్కొన్నారు. అలాగే.. దేశంలోని ఒక పారిశ్రామికవేత్తకు, ప్రధాని మోదీకి స్పష్టమైన సంబంధం ఉందని, అది అందరికీ కనిపిస్తోందని రాహుల్ ఆరోపించారు. జీ-20 సమావేశాలకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న వేళ దేశ విశ్వసనీయతను కాపాడుకోవడం ముఖ్యమని.. కాబట్టి అదానీ గ్రూప్‌పై విచారణకు ప్రధాని ఆదేశించాలని డిమాండ్ చేశారు. అక్సాయ్‌చిన్‌లో చైనా చొరబాటు అంశంపైనా ఆయన మాట్లాడారు. "నేను లద్దాఖ్‌లో ఒక వారం రోజులపాటు గడిపాను. చైనీస్ ఏరియాకు సరిగ్గా ఎదురుగా ఉండే పాంగాంగ్ సరస్సు వద్దకు వెళ్లాను. చైనా మన భూభాగాన్ని ఆక్రమించట్లేదంటూ మోదీ అబద్ధాలు చెబుతున్నారని అక్కడివారు నాకు చెప్పారు. ఆ ప్రాంతంపై మన ప్రభుత్వానికి చైనాకు నడుమ స్పష్టంగా ఒక ఒప్పందం కుదిరింది. ఎందుకంటే ఇంతకు ముందు తాము వెళ్లే ప్రాం తాలకు ఇప్పుడు తమను అనుమతించట్లేదని అక్కడి గొర్రెల కాపరులు నాతో చెప్పారు" అని రాహుల్ వివరించారు.

**మరిన్ని పార్టీలు చేరుతాయ్**

విపక్ష కూటమి బలోపేతం కావడం ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తోందని.. ఈ నేపథ్యంలో ద ర్యాప్తు సంస్థల నుంచి మరిన్ని సోదాలు, దాడులు, అరెస్టులకు, మోదీ సర్కారు ప్రతీకార రాజకీయాలకు విపక్ష నేతలు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పిలుపునిచ్చారు. "మన కూటమి బలోపేతం అయ్యే కొద్దీ బీజేపీ ప్రభుత్వం మన నేతలకు వ్యతిరేకంగా దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తుంది. మహారాష్ట్ర, రాజస్థాన్, బెంగాల్‌లో ఇదే జరిగింది. అంతెందుకు.. ఝార?ండ్, ఛత్తీసగఢ్‌లోనూ కిందటివారం అదే జరిగింది" అని ఖర్గే దుయ్యబట్టారు. కేంద్రం జమిలి ఎన్నికలకు వెళ్లే యోచనలో ఉందన్న వార్తల నేపథ్యంలో.. ప్రభుత్వం ఇలాంటి గిమ్మిక్కులు ఎన్ని చేసినా మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరని ఆయన ట్విటర్‌లో కూడా విరుచుకుపడ్డారు. కాగా.. ఇండియా కూటమిలో మున్ముందు మరిన్ని పార్టీలు చేరుతాయని సీపీఎం జనరల్ సెక్రటరీ సీతారాం ఏచూరి తెలిపారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటే బీజేపీని అధికారానికి దూరంగా ఉంచాలని ఆయన పేర్కొన్నారు. ఇక.. సీట్ల సర్దుబాటు విషయంలో తామంతా త్యాగాలకు సిద్ధంగా ఉన్నామని ఆర్జేడీ సుప్రీమో లాలూ ప్రసాద్ యాదవ్ అన్నారు. ఇండియా కూటమిని 'ఘమండియా (అహంకారుల)' కూటమిగా అభివర్ణించడంపై శరద్ పవార్ మండిపడ్డారు. అది బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఇండియా కూటమిలోని పార్టీలు అవినీతికి, మిత్రులకు దోచిపెట్టే వైఖరికి వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించినట్టు శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే తెలిపారు. "ఇప్పుడు కేంద్రంలో ఉన్నవారు కచ్చితంగా ఓడిపోతారు. వారు వెళ్లి తీరాల్సిందే. వేరే మార్గం లేదు." అని నీతీశ్ వ్యాఖ్యానించారు. కాగా.. శుక్రవారం నాటి భేటీకి ముందు కూటమి నేతలంతా కలిసి గ్రూప్ ఫొటో దిగారు. చంద్రయాన్-3 మిషన్‌ను విజయవంతంగా నిర్వహించిన ఇస్రో శాస్త్రవేత్తలను అభినందిస్తూ కూడా ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

**భేటీకి సిబల్..**

ఇండియా కూటమి భేటీకి.. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ కపిల్ సిబల్ రావడం పలువురు కాంగ్రెస్ నేతలకు నచ్చలేదు. కేసీ వేణుగోపాల్‌తో పలువురు దీనిపై అభ్యంతరం తెలిపారు. ఆయనకు ఆహ్వానం లేకున్నా రావడంపై వారు అసహనం వ్యక్తం చేయగా.. రాహుల్ మాత్రం భేటీకి ఎవరొచ్చినా తనకు అభ్యంతరం లేదని చెప్పారు. ఈ క్రమంలోనే కపిల్ సిబల్ విపక్షనేతలతో ఫొటో సెషన్‌లో కూడా పాల్గొన్నారు.

**3 తీర్మానా లు**

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో సాధ్యమైనంతవరకూ కలిసే పోటీచేయాలిప్రజలకు సంబంధించిన సమస్యలు, ముఖ్యమైన అంశాలపై దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వీలైనంత త్వరగా బహిరంగ సభలు నిర్వహించాలి.
'భారత్ ఏకమవుతుంది.. ఇండియా గెలుస్తుంది' అనే థీమ్‌ను వివిధ భాషల్లో రూపొందించుకుని, దానికిఅనుగుణంగా రాజకీయ సమాచారం, మీడియా వ్యూహాలపై సమన్వయం చేసుకోవాలి.

**4 కమిటీలు**

ఇండియా కూటమి నేతలు ఏర్పాటు చేయతలపెట్టిన నాలుగు కమిటీలు.. ప్రచార కమిటీ, వర్కింగ్ గ్రూప్ ఆఫ్ సోషల్ మీడియా కమిటీ, వర్కింగ్ గ్రూప్ ఆఫ్ మీడియా కమిటీ, వర్కింగ్ గ్రూప్ ఆఫ్ రిసెర్చ్ కమిటీ. ఇండియా కూటమిలోని అన్ని పార్టీల నేతలూ ఈ కమిటీల్లో సభ్యులుగా ఉంటారు.

**మోదీ కూడా సూర్యుడి దగ్గరికెళ్లాలి**

విపక్షాలన్నీ విడిగా ఉన్నాయి. దానికి మూల్యాన్ని దేశం చెల్లించింది. విపక్షాలు విడిగా ఉండడం వల్ల మోదీ లాభపడ్డారు. మీరు గుర్తుచేసుకుంటే.. వాళ్లు (బీజేపీ) అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారు. నల్లధనాన్నంతా వెనక్కి తీసుకొస్తామని.. ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని హామీ ఇచ్చారు. నేను కూడా ఆ మాటలకు పడిపోయా. మా కుటుంబంలో 11 మంది ఉన్నారు. ఒక్కొక్కరికీ రూ.15 లక్షలంటే.. చాలా ఎక్కువ డబ్బు. ఇస్రో ఇప్పుడు సూర్యుడి వద్దకు ఒక స్పేస్ షటిల్‌ను పంపనుందంటున్నారు. నేనైతే.. దేశ ప్రయోజనాల కోసం మోదీ కూడా సూర్యుడి వద్దకు వెళ్లాలని సలహా ఇస్తా.

**తెలంగాణలోనూ కర్ణాటక సీన్**

ఇండియా కూటమి భేటీ నిమిత్తం ముంబైలో ఉన్న రాహుల్.. తిలక్‌భవన్‌లో ఉన్న మహారాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఇటీవల కర్ణాటకలో కాంగ్రెస్ సాధించిన విజయాన్ని గుర్తుచేసిన ఆయన.. త్వరలో ఎన్నికలు జరగనున్న తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీసగఢ్ రాష్ట్రాల్లోనూ దాన్ని పునరావృతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. "కాంగ్రెసకు బలం లేదని చాలామంది అంటున్నారు. కానీ కర్ణాటకలో బీజేపీని ఓడించిందెవరు? కర్ణాటకలో జరిగిందే తెలంగాణలో, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీసగఢ్‌లోనూ జరుగుతుంది" అని వ్యాఖ్యానించారు. అలాగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ కచ్చితంగా గెలుస్తుందని.. ఇండియా కూటమి బీజేపీని ఓడిస్తుందని జోస్యం చెప్పారు.

**కన్వీనర్‌పై కుదరని ఏకాభిప్రాయం**

ఇండియా కూటమి కన్వీనర్‌గా ఎవరు ఉండాలనే అంశంపై వాడివేడిగా చర్చ జరిగినా.. విపక్ష నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని సమాచారం. కన్వీనర్‌ను నియమించడానికి నీతీశ్, మమత, స్టాలిన్ ససేమిరా అన్నట్టు తెలిసింది.

# ఆపరేషన్ ఆదిత్య

- మొదటి పేజి తరువాయి

గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. శనివారం ఉదయం 11.50 గంటలకు పీఎస్ఎల్వీ-సీ57 రాకెట్ ఆదిత్య-ఎల్1 ఉపగ్రహంతో రోదసిలోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగం నేప?థ్యంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో కలిసి శుక్రవారం సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. కాగా, సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఇస్రో చేడుతున్న తొలి మిషన్ ఇది. కరోనాగ్రఫీ పరికరం సాయంతో సౌర వాతారణాన్ని లోతుగా పరిశో?ధించడమే ఈ ప్రయోగ ఉద్దేశం. ఆదిత్య-ఎల్1 ఉపగ్రహాన్ని తొలుత జియో ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టిన తర్వాత భూమి నుంచి సూర్యుడి దిశగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాంగ్రేజియన్ పాయింట్-1(ఎల్-1)లోకి పంపుతారు. యూరోపియస్ స్పేస్ ఏజెన్సీ, ఆస్ట్రేలియా, ఇతర దేశాల అంతరిక్ష సంస్థల సాయంతో సూర్యుడిపై ఇస్రో అధ్యయనాలను చేపడుతోంది.

**125 రోజుల ప్రయాణం: ఇస్రో చైర్మన్**

సూర్యుడిపై అధ్యయనం కోసం ప్రయోగించే ఆదిత్య-ఎల్ మిషన్ ప్రయాణం 125 రోజులని ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ అన్నారు. చంద్రుడిని అందుకున్నామని, ఇక సూర్యుడిని అందిపుచ్చుకోవడమే లక్ష్యంగా ఆదిత్య ప్రయోగం చేపట్టామని చెప్పారు. అక్టోబరు రెండో వారంలో గగన్‌యాన్, అనంతరం ఎస్ఎస్ఎల్వీ-డీ 3, జీఎల్ఎల్వీ-మార్క్ 3 వరుస ప్రయోగాలు ఉన్నాయని వివరించారు.

**ఆదిత్య-ఎల్1 విశేషాలివీ...**

ఆదిత్య ఎల్-1 ఉపగ్రహం బరువు 1,500 కిలోలు. దీనిలో మొత్తం 7 పేలోడ్లను పంపనున్నారు. ఇందులో ప్రధానమైన విజిబుల్ ఎమిషన్ లైన్ కొరోనాగ్రాఫ్ (వీఈఎల్‌సీ)తో పాటు సోలార్ అల్ట్రావయొలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్. ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పెరిమెంట్, ప్లాస్మా అనలైజేషన్ ప్యాకేజ్ ఫర్ ఆదిత్య, సోలార్ లో ఎనర్జీ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్, హైఎనర్జీ ఎల్-1 ఆర్బిటింగ్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్, మాగ్నెటోమీటర్‌లు ఉన్నాయి. సూర్యగోళం నుంచి ప్రసరించే అత్యంత శక్తిమంతమైన కాంతి ప్రభావాన్ని అధ్యయనం చేసేందుకు అనువుగా ఈ పేలోడ్‌లను రూపొందించారు.ఎల్-1 ప్రదేశానికి ఉన్న ఉన్న సానుకూలతల దృష్ట్యా ఇందులోని నాలుగు పరికరాలు నేరుగా సూర్యుడిని అధ్యయనం చేస్తాయి. మిగతా మూడు పేలోడ్‌లు సమీంలోని సౌర రేణువులు, అయస్కాంత క్షేత్రాలనుశోధిస్తాయి.
ఆదిత్య-ఎల్1 ఉపగ్రహాన్ని రోదసిలోకి మోసుకెళ్లనున్న పీఎస్ఎల్వీ రాకెట్‌లో అత్యంత శక్తిమంతమైన వేరియంట్ 'ఎక్స్‌ఎల్'ను ఇస్రో ఉపయోగించనుంది. 2008లో చేపట్టినచంద్రయాన్-1 మిషన్‌లోనూ, 2013లో నిర్వహించిన మార్స్ ఆర్బిటర్ మిషన్(మామ్)లో పీఎస్ఎల్వీ-ఎక్స్ఎల్ వేరియంట్లను ఉపయోగించారు.

**రోజుకు 1,400 ఫొటోలు**

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏ)కి చెందిన సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఇన్ సైన్స్ టెక్నాలజీ (సీఆర్ఈఎసటీ) బెంగళూరుకు సమీపంలోని హొస్కోటె క్యాంపసలో అభివృద్ధి చేసిన 'విజిబుల్ ఎమిషన్ లైన్ కరోనాగ్రాఫ్ (వీఈఎల్‌సీ) ప్రతి నిమిషానికి ఒకటి చొప్పున రోజుకు 1,400 ఫొటోలు తీసి విశ్లేషణ కోసం ఇస్రోకు పంప నుంది. ఈ పేలోడ్... ఉపగ్రహ కనీస జీవిత కాలమైన ఐదేళ్ల పాటు ఫొటోలు పంపుతుందని ఐఐఏ అధికారులు పేర్కొన్నారు. ఫిబ్రవరి మధ్య నుంచి ఈ పేలోడ్ పనిచేయడం ప్రారంభమవుతుందని అంచనా. కాగా, పీఎస్ఎల్వీ రాకెట్‌లోని ప్రొపల్షన్ వ్యవస్థలకు విడి భాగాలను తిరువనంతపురానికి చెందిన లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ సెంటర్(ఎల్‌పీఎససీ) అందించింది. ఈ సంస్థ అభివృద్ధి చేసిన లిక్విడ్ అపోజీ మోటార్(ఎల్ఏఎం)... మూడు చంద్రయాన్ మిషన్లతో పాటు మార్స్ ఆర్బిటార్ ప్రయోగంలోనూ కీలక పాత్ర పోషించింది.

## సింగపూర్ దేశాధ్యక్ష పీఠంపై మనవాడు...
## ఎన్నికల్లో భారత సంతతి నేత ఘనవిజయం

- మొదటి పేజి తరువాయి

డిప్యూటీ ప్రధానమంత్రిగానూ వ్యవహరించారు.
2011లో తొలిసారిగా సింగపూర్ దేశాధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో షణ్ముగరత్నం ఇద్దరు చైనా సంతతి నేతలను ఓడించడం విశేషం. ఈ ఎన్నికల్లో షణ్ముగరత్నం 70.4 శాతం ఓట్లు దక్కించుకున్నారు. ఎంగ్ కోక్సోంగ్ 15.7 శాతం, టాన్ కిన్ లియాన్ 13.88 శాతం ఓట్లు పొందారు. ఎన్నికల కమిటీ షణ్మురత్నం విజయంపై ప్రకటన చేసింది. ప్రస్తుతం సింగపూర్ కు హలీమా యాకూబ్ దేశాధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు. ఆమె పదవీకాలం ఈ నెల 13తో ముగియనుంది.

## ఆదిత్య ఎల్-1 ప్రయోగం కచ్చితంగా
# విజయవంతమవుతుంది

చంద్రయాన్-3 సక్సెస్ ఇచ్చిన ఉత్సాహంతో ఇస్రో సూర్యుడిపై పరిశోధనలకు ఉరకలు వేస్తోంది. రేపు (సెప్టెంబరు 2) ఉదయం 11.50 గంటలకు ఆదిత్య ఎల్-1 ప్రయోగం నిర్వహించనున్నారు. శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్వీ-సీ57 రాకెట్ ద్వారా ఈ సోలార్ మిషన్ ను రోదసిలోకి పంపించనున్నారు.
దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ఇప్పటికే మనం చంద్రుడ్ని అందుకున్నాం, ఇకపై సూర్యుడ్ని కూడా చేరుకుంటాం అని ధీమా వ్యక్తం చేశారు. ఆదిత్య ఎల్-1 ప్రయోగం కచ్చితంగా విజయవంతమవుతుందని నమ్మకం వెలిబుచ్చారు. 75 ఏళ్లలో అనేక విజయాలు సాధించామని, అయితే అంతటితో ఆగిపోకూడదని, నిరంతర కృషి ఉండాలని అమిత్ షా పేర్కొన్నారు. దేశంలోని ప్రతి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు అందడం అనేది నాయకత్వానికి సవాలు వంటిదని అభిప్రాయపడ్డారు.

# వన్ ఎలక్షన్

న్యూఢిల్లీ, : 'ఒకే దేశం-ఒకేసారి ఎన్నికలు' లక్ష్యంగా జమిలి ఎన్నికలు నిర్వహించే విషయంలో సాధ్యాసాధ్యాలను అన్వేషించడానికి కేంద్ర ప్రభుత్వం శుక్రవారం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ నెల 18 నుంచి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించిన మరునాడే ఈ కమిటీని ఏర్పాటు చేయడం గమనార్హం. ఐదు రోజుల ప్రత్యేక సమావేశాల్లోనే జమిలి ఎన్నికలపై ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. దీనికి తగినట్లుగానే.. ప్రత్యేక సమావేశాల అజెండాలో ముఖ్యమైన అంశాలు ఉంటాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి శుక్రవారం తెలిపారు. అజెండా రూపకల్పన తుదిదశలో ఉందని, దానిని త్వరలోనే జారీ చేస్తామన్నారు. కాగా, మాజీ రాష్ట్రపతి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం దేశంలో ఇదే మొదటిసారి. ఈ కమిటీలో ఎవరెవరు సభ్యులుగా ఉంటారు? ఎప్పటిలోగా కమిటీ నివేదిక సమర్పించాలి? అన్న అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. గత కొంతకాలంగా ప్రధాని మోదీ
లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు కలిపి ఒకేసారి జమిలి ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదిస్తున్నారు. రాష్ట్రపతి పదవిలో ఉన్న సమయంలో రామ్‌నాథ్ కోవింద్ కూడా జమిలి ఎన్నికలు మన దేశానికి అవసరమని, దీనిపై చర్చ జరగాలని పలు సందర్భాల్లో పిలుపునిచ్చారు. 2019 జూన్‌లో మోదీ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే, 'అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి జమిలి ఎన్నికల విషయం పరిశీలించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తా'నని ప్రకటించారు. అయితే, నాలుగేళ్ల తర్వాత ఆయన ఈ కమిటీని ఏర్పాటు చేయడం గమనార్హం. నిజానికి అనేక ప్రతిపక్ష పార్టీలు జమిలి ఎన్నికల ప్రతిపాదనను తిరస్కరించాయి. ఈ ఏడాది నవంబరు-డిసెంబరులలో ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయిన తర్వాత మరో 5 నెలల్లోపే సార్వత్రిక ఎన్నికలతోపాటు మరో నాలుగు రాష్ట్రాలకు ఎన్నికలు జరగాల్సిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు హఠాత్తుగా జమిలి ఎన్నికల ప్రతిపాదన తీసుకురావడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచింది. త్వరలో ఎన్నికలు జరిగే ఐదు రాష్ట్రాలు, ఆపై వచ్చే నాలుగు రాష్ట్రాలు, వచ్చే ఏడాది ఆఖర్లో ఎన్నికలు జరిగే మరో మూడు రాష్ట్రాలతో లోక్‌సభ ఎన్నికలను కలిపి ఒకేసారి జమిలిగా జరిపే అవకాశాలు లేకపోలేదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. కాగా, ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బలోపేతం అవుతుండటం చూసి బీజేపీ భయపడుతోందని అందుకనే జమిలి ఎన్నికల ప్రస్తావన తెచ్చిందని సీపీఎం పేర్కొంది. జమిలి ఎన్నికలకు రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం ఉండాలని, ప్రతిపక్ష పార్టీలు అందుకు అంగీకరించబోవని కాంగ్రెస్ నేత కమల్‌నాథ్ చెప్పారు.

**రాజ్యాంగ సవరణలు అవసరం**

దేశంలో లోక్‌సభకు, మొత్తం అన్ని రాష్ట్రాలకు కలిపి ఒకేసారి ఎన్నికలు జరపాలంటే ఐదు రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుందని లా కమిషన్ ఇప్పటికే తెలిపింది. పార్లమెంటు పదవీకాలం (ఆర్టికల్ 83), రాష్ట్రపతి చేత లోక్‌సభ రద్దు (ఆర్టికల్ 85), రాష్ట్రాల అసెంబ్లీల పదవీకాలం (ఆర్టికల్ 172), అసెంబ్లీల రద్దు (ఆర్టికల్ 174), రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధింపు (ఆర్టికల్ 356) అంశాలలో రాజ్యాంగ సవరణ అవసరం. రాజ్యసభలో అధికార పక్షానికి మూడింట రెండొంతుల మెజారిటీ లేనందున ఈ రాజ్యాంగ సవరణలకు ఆమోదం లభించడం కష్టమని పరిశీలకులు భావిస్తున్నారు. అయితే, పార్లమెంటు ఉభయ సభలను ఒకేసారి సమావేశపరిచి ప్రభుత్వం మూడింట రెండొంతుల మెజారిటీతో ఈ రాజ్యాంగ సవరణలను ఆమోదింపజేసుకునే అవకాశాలు కూడా లేకపోలేదని వారు అంచనా వేస్తున్నారు. మరోవైపు, జమిలి ఎన్నికలంటూ జరిగితే జాతీయ అంశాలకే ప్రాధాన్యత లభిస్తుందని, ప్రాంతీయ, స్థానిక అంశాలు మరుగునపడిపోతాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. జమిలి ఎన్నికలను ప్రాంతీయ పార్టీలు అంగీకరించే ప్రసక్తే ఉండదని అ వర్గాలు భావిస్తున్నాయి.

# ఖమ్మంలో గులాబీ బేజారు

ఖమ్మం, : దాదాపు నాలుగు దశాబ్దాల రాజకీయ పయనం.. జిల్లావ్యాప్తంగా అనుచర, అభిమాన గణం.. మూడు వేర్వేరు నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన అరుదైన నేపథ్యం.. ఏ పార్టీకైనా ఆ యనే బలం.. తనకంటూ ప్రత్యేక బల గం.. ఇదీ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన తుమ్మల నాగేశ్వరరావు ప్రస్థానం..!
అలాంటి నాయకుడు ఎన్నికల ముంగిట అధికార బీఆర్ఎసను వీడనున్నారు. కాంగ్రెసలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. అధికార పార్టీకి ఈ పరిణామం ఉమ్మడి ఖమ్మంలో పెద్ద ఎదురుదెబ్బ కానుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తుమ్మల బీఆర్ఎసకు రాజీనామా చేస్తే ఆ ప్రభావం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాక ఇతర జిల్లాల్లోనూ ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి స్వయంగా హైదరాబాద్‌లోని తుమ్మల నివాసానికి వెళ్లి కాంగ్రెసలోకి రావాలని ఆహ్వానించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేస్తానంటూ ఇప్పటికే స్పష్టం చేసిన మాజీ మంత్రి.. అనుచరులతో మాట్లాడి త్వరలోనే నిర్ణయం తీసుకుంటానని రేవంత్‌కు సమాధానమిచ్చారు. దీంతో ఆయన కాంగ్రెస్‌లో చేరడం ఖాయమని తెలుస్తోంది.

**పది నియోజకవర్గాలపైనా పట్టు**

ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా పనిచేసిన ఎన్టీఆర్, చంద్రబాబు వద్ద, తెలంగాణ వచ్చాక కేసీఆర్ మంత్రివర్గంలోనూ పలు శాఖలకు తుమ్మల మంత్రిగా వ్యవహరించారు. సీనియర్ నేతగా తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపున్న ఆయన మంత్రిగా అభివృద్ధికి కృషి చేశారన్న పేరుతెచ్చుకున్నారు. అంతేగాక.. మూడు వేర్వేరు నియోజకవర్గాలైన సత్తుపల్లి, ఖమ్మం, పాలేరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయనకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాలపైనా పట్టుంది. కాగా, తుమ్మల బీఆర్ఎసను వీడి.. అందులోనూ ఖమ్మంలో చెక్కుచెదరని ఓటు బ్యాంకున్న కాంగ్రెసలోకి వెళ్తే, రాబోయే ఎన్నికల్లో గులాబీ పార్టీకి కోలుకోలేనంత నష్టమనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే మాజీ ఎంపీ పొంగులేటితో పాటు ఆయన వర్గం కాంగ్రెసలోకి వెళ్లింది. జిల్లాలో పొంగులేటికి కాంగ్రెస్ ఓటు బ్యాంకుతో అనుబంధం ఉంటే.. తుమ్మలకు టీడీపీతో కూడిన ఓటు బ్యాంకు బలం ఉందని విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు.

# జనగామ గీతనగర్ లో అభిరుచి కాఫీ షాప్ ప్రారంభం



**(శుభ తెలంగాణ)** జనగామ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనగామ బ్రాంచి ఆర్థిక సహాయంతో జనగామ పట్టణంలోని గీతానగర్‌లో అభిరుచి కాఫీ షాప్ మరియు కర్రీ సెంటర్ ను బ్రాంచి మేనేజర్ సి.చంద్రశేఖర్,కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ఇరువురు కలిసి శుక్రవారం ప్రారంబించారు. స్వయం ఉపాది రంగాల్లో ఆసక్తి ఉండి అర్హత కలిగిన వారికి ముద్ర రుణాలు బ్యాంక్ నుండి అందిస్తున్నామని మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. అభిరుచి కాఫీ షాప్ వృద్ధిలోకి రావాలని కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి కోరారు,మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పురోగమించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, అభిరుచి కాఫీ షాప్ యాజమాని దీగోజు శ్రీలక్ష్మి, జరసం అధ్యక్షుడు అయిలా సోమనర్సింహచారి, కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జి.కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు పెట్లోజు సోమేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఛాన్స్ ఇవ్వండి జానకిపురం సర్పంచ్ నవ్య

స్టేషన్ ఘనపూర్

**జనగామ జిల్లా (శుభ తెలంగాణ)** టికెట్ రేసులో తాను సైతం అని జానకిపురం సర్పంచ్ నవ్య అంటున్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండని అధినేత కేసీఆర్‌కు ఆమె అర్జీ పెట్టుకుంటున్నారు. రాజయ్యపై అనేక ఆరోపణలు చేసిన




అనంతరం ఇప్పుడు టికెట్ రేసులో కడియం శ్రీహరి, రాజయ్యతో నవ్య కూడా పోటీపడుతుండటం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఏడు దశాబ్దాల చరిత్రలో స్టేషన్ ఘనపూర్ నుంచి ఒక్కసారి కూడా మహిళకు అవకాశం రాలేదని.. కాబట్టి తనకు అవకాశం ఇవ్వండని నవ్య వేడుకుంటోంది. ఈ నేపథ్యంలోనే ఇవాళ హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ప్రముఖులను నవ్య దంపతులు కలవనున్నారు. ఎమ్మెల్యే రాజయ్యపై సంచలన ఆరోపణలు చేసిన నవ్య ఇప్పుడు టిక్కెట్టు కోసం పోటీ పడడంపై ప్రజలలో చర్చ జరుగుతోంది. పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాలి మరి.

# సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలని వినతి పత్రం అందజేతా



**(శుభ తెలంగాణ)** సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పీ ఆర్ టి యు ఎస్ టి ఎస్ రాష్ట్ర, జిల్లా శాఖ ఆదేశాల మేరకు భోజన విరామ సమయంలో పీ ఆర్ టి యు ఎస్ టి ఎస్ పాలకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో పాలకుర్తి తాహసిల్దార్ కార్యాలయం లో డిప్యుటీ తహసీల్దార్ రామారావుకి సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలని వినతి పత్రము ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న పీ ఆర్ టి యు ఎస్ టి ఎస్ మండల శాఖ అధ్యక్షులు శ్రీ బైకని వెంకన్న మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎంతో నష్టం కల్గిస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీ పీ ఎస్) ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ (ఓ పీ ఎస్)ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో మండల శాఖ ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తీగల శ్రీనివాస్ రావు, మండల అసోసియేట్ అధ్యక్షులు కొట్టే రామానుజం, జెడ్పిహెచ్ఎస్ పాలకుర్తి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, అంకం సంపత్ కుమార్, వనం లక్షణ్ రావు, శ్రీ పరాంకుశం రవీందర్,పోగు ఆంజనేయులు, కుసుమ ఏకంబరం, పెనుగొండ సోమన్న,కందుకూరి రవి, ఎ.నందకుమార్, నర్సింహా స్వామి, బలరాంగారు, చిట్యాల విజయకుమారి, ఎ.సంధ్యారాణి, టి. వకుళ తదితరులు పాల్గొనటం జరిగింది.

# కొంపల్లి అపర్ణ వెంచర్లో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు.

- కానరాని ఉన్నత టౌన్ ప్లానింగ్ అధికారి.
- కాలనీ ప్రసిడెంట్ ఉన్నట్టా....లేనట్టా........?
- ఇష్టానుసారంగా వెలుస్తున్న నిర్మాణాలు.
- బడానాయకుల అండదండలతో నిర్మాణాలు.
- కానరాని ట్రాస్కో అధికారులు.

**(శుభ తెలంగాణ)** కొంపల్లి మున్సిపాలిటీ ఏర్పాటు అయినప్పటినుండి గల్లీ గల్లీకి అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు దర్శం ఇస్తుంటాయి.వీటిపై ఇప్పటికే ఎన్నో పత్రికలల్లో కథనాలు వచ్చిన వాటిని పెడచెవిన పెట్టని అధికారు ఇప్పటికే ముగ్గురు మారారు.కొంపల్లి మున్సిపాలిటీలో సక్రమంగా విధులు నిర్వహించే అధికారులను ఏర్పాటు చేయాలనీ పలు వార్తాకథనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి.అయినా ఫలితం లేకుండా పోయింది.వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారి కార్యాలయానికి ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో ఎవరికి తెలియదు.వచ్చిన కుర్చికే పరిమితం అవుతాడని స్థానిక ప్రజల వెల్లడి.మున్సిపాలిటీ పరిధిలోని అపర్ణ వెంచర్ లో అనుమతులకు విరుద్ధంగా ఇష్టానుసారంగా భవనాలను యజమానులు నిర్మాణాలు చేపడుతున్నారు.చట్టపరంగా ఉన్న అనుమతి కంటే మరో అంతస్థును వేస్తూ అధికంగా పెంట్హౌస్ వేస్తున్నారు.కాలనిలో ఇంత జరుగుతున్న అక్కడి కాలనీ అధ్యక్షులు ఉన్నారా......? ఉంటే ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.వారితో ఏమైనా కుమ్మకై అధికారుల వరకు అక్రమ నిర్మాణాల సమాచారం చెరవీయడం లేదా...లేక...బడానాయకుల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలను జరుగుతున్నాయా అనేది చర్చగా మారింది.కాలనిలో ఈ మధ్యకాలంలో ఇద్దరు కాలనీ ప్రసిడెంట్లు మరీనా ఎవరికి వారే అన్నటుగా వసూళ్ల పట్టాలపై ప్రయాణం చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం.ఫ్లలింగ్ జోన్ నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని నిర్మాణ దారులు.కాలనీ వాసులు చట్టాన్ని తుంగలో తొక్కారు.అక్రమ నిర్మాణాలు ఆగాలంటే వెంటనే ఉన్నత అధికారినై మార్చాలని లేదా కాలనీ ప్రసిడెంట్ నైనా మార్చాలని ప్రజల ఆవేదన.

**కాలనీలో కానరాని స్థానిక కౌన్సిలర్.**

అనుమతులు లేని నిర్మాణాలపై ఏ ఒక్కసారి కూడా స్థానిక కౌన్సిలర్ ఇప్పటికి ఎవరిని ప్రశ్నించలేదు.అందిన కాడికి వసూళ్లు చేసుకుంటున్నారా లేక ఏమైనా అధికార పార్టీ నాయకులతో బెదిరింపు కాల్స్ వస్తున్నాయా అనేది చర్చగా మారుతుంది.అపర్ణ వెంచర్ అక్కడి స్థానిక కౌన్సిలర్ బీజేపీ పార్టీకి చెందిన కౌన్సిలర్ ఉండటంతో అదే కుటుంబానికి చెందిన అధికార పార్టీ మహిళా అధ్యక్షురాలు సంగీత రెడ్డి కాలనీ ప్రసిడెంట్ గ ఉండటంతో ఏకత్వ పరిపాలతో అక్రమ నిర్మాణాలను వారి చేతుల్లో పెట్టుకొని అక్రమ నిర్మాణాలను ఎందుకు ఆడుకుంటలేరని కొంతమంది చెవులు కోరుకుంటున్నారు.



# ఒక్కసారి అవకాశం ఇవ్వండి...

- ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి ఏంటో చూపిస్తా..
- ఉప్పల్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి....

**ఉప్పల్ డివిజన్, సెప్టెంబర్1,(శుభ తెలంగాణ)** ఒక్కసారి అవకాశం ఇవ్వండి ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి ఏంటో చూపిస్తా అని ఉప్పల్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం ఉప్పల్ డివిజన్ లక్ష్మారెడ్డి కమ్యూనిటీ హాల్ లో మేకల హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొనగా బండారి లక్ష్మారెడ్డి కార్యకర్తలకు ఉద్దేశించి ప్రసంగించారు .మీకు అందరికీ అందుబాటులో వుంటా అని అందరినీ కలుపుకొని వెళ్తా అని ఏలాంటి గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల అందరూ నా కుటుంబ సభ్యులే అని అన్నారు.ఎన్నికల్లో తమ బిడ్డగా నన్ను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల మధు సుదన్ రెడ్డి,గోనె అర్జున్ రెడ్డి,కాయ హనుమంత్, రంగనాథ్ గౌడ్,జంగిర్,ప్రేమ్ సాగర్ రెడ్డి,ఇంద్ర రాణి, సలీం,జెట్ట సుధాకర్,మేకల వెంకట్ రెడ్డి, గోనె విద్యా సాగర్ రెడ్డి,గోనె ప్రభకర్ రెడ్డి,రాం చందర్ రెడ్డి,కాలనీ వాసులు పాల్గొన్నారు.



# ఎంపీవో ను సత్కరించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శిలు



**(కంగ్టి, శుభ తెలంగాణ)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ముందు శుక్రవారం రోజు ఎంపీవో బదిలీ పై సూర్యాపేట కు వెళ్తున్న సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శిలు ఎంపీవో ను శాలువాతో సన్మానం చేసినరు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ కంగ్టి మండలంలో పనిచేసిన సందర్భంలో నాకు సహకరించిన మండల ప్రజా ప్రతినిధులకు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. నేను ఎక్కడికి వెళ్లినా మీకు నా సహకారం ఉంటుంది అని సమావేశానికి హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కంగ్టి మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు.

**మండల తాసిల్దార్ అశోక్ కుమార్.**



**మహబూబాబాద్ (శుభ తెలంగాణ)** గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నా రైతులు మాది అని మండల తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ధర్నాలు, రాస్తారోకోలు చేసిన వారందరికీ తెలంగాణ ప్రభుత్వం తేల్చేసింది.బోర్డు పాతి ప్రభుత్వ భూమిగా ప్రకటించిందని మండల తాసిల్దార్ అశోక్ కుమార్ తెలిపారు.గూడూరు మండలం చంద్రు గూడెం గ్రామ శివారు లో సర్వేనెంబర్ 298/1 గల 6 ఎకరాల 12 గుంటల స్థలాన్ని ఇదివరకు కొంతమంది ఆక్రమించుకొని సాగు చేసుకుని వారి పేరు మీదనే ఉన్నదని ప్రభుత్వాన్ని మోసం చేశారని ఇకపై వారి ఆగడాలు చెల్లవని ప్రభుత్వ భూమి జోలికి వస్తే కఠిన చర్యలు తప్పవని, కేసులకు బలి కావద్దని ఎమ్మార్వో తాసిల్దార్ తెలిపారు. ఆర్ ఐ మల్లయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నవ దాడేర్ తేజ్ గోర్ బంజారా.



**మహబూబాబాద్ (శుభ తెలంగాణ)** సాంప్రదాయ బద్ధంగా యువతుల తీజ్ ఉత్సవాలు 9 రోజులు భక్తిశ్రద్ధలతో గోధుమ నారుకు పూజలు నియమ నిష్టతో ఆటపాటలతో సందడే సందడి చివరి రోజు చెరువులో నిమజ్జనం ఉత్సవ యువతులతో గోర్ కమిటీ ఏర్పాటు చేసుకుంటున్నారు. గూడూరు మండలం అపరాజు పల్లి గ్రామం అక్యా తండాలో తీజ్ ఉత్సవానికి గోర్ సేన జిల్లా అధ్యక్షుడు బానోత్ సురేష్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ మేరమా యాడి నీ కొలుస్తూ తొమ్మిది రోజుల తేజ్ పండుగ యువతులు ఉపవాసంతో గోధుమ గింజలు నానపెట్టి మొదటి రోజు గావు గాలేరు బోరడి తీజ్ డమోళి తీజ్ గన్ గోర్ తీజ్ చివరికి కడావు తీజ్ అంటూ భోగి బండార చేసి ఆట పాటలతో భక్తి శ్రద్ధలతో యువతులు మాకు మంచి వరుడు రావాలి అంటూ మేము సుఖ సంతోషాలతో ఉండాలి అంటూ గోధుమ నారును మొక్కులు సమర్పించుకున్నారు. సింధు నాగరికత నుంచి గోర్ బంజారా ఆచారం వస్తుంది వ్యవసాయం అంటే మొదటిలో తెలియదు గోధుమ మొక్కపై గింజలు కాస్తున్నాయి అప్పుడు మన వ్యవసాయానికి గోధుమ గింజనే మొదటిగా వేయడం జరిగింది అప్పటినుంచి సజ్జలు మొక్కజొన్నలు ఒకదాని తర్వాత ఒకటి తెలుసుకుంటూ జీవన ఆధారం కోసం వ్యవసాయానికి ఊరికి చివరిలో తండాగా ఏర్పడి సేవాలాల్ మహారాజ్ మేరమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి సంవత్సరము తండాలలో తీజ్ పండుగ యువతులు యువకులు తండా పెద్ద మనుషులు కలిసి కట్టుగా నిమజ్జనం చేయడంతో ముగింపు ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో తండా యువతులు యువకులు తండా పెద్ద మనుషులు గోర్ సేన నాయకులు పాల్గొనడం జరిగింది.

# పటాన్చెరు నియోజకవర్గంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల తొలి విడత సమావేశం...



**(శుభ తెలంగాణ)** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల తొలి విడత లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి, దిశా నిర్దేశం చేసిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. హాజరైన స్థానిక కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, తదితరులు.

# ఆకతాయిల ఆగడాలపై ప్రత్యేక నిఘా .....

- మహిళల భద్రతకు ప్రతిష్టాత్మకంగా పని చేస్తున్న షీ టీమ్ లు
- ఫిర్యాదుల స్వీకరణకు ప్రజలకు అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం
- QR కోడ్ ద్వారా ఉన్న చోటు నుండే వేధింపులపై నిమిషాల్లో ఫిర్యాదు చేయవచ్చు
- చంద్ర మోహన్ , ఎస్పి మహబూబాబాద్ జిల్లా...

తొర్రూర్ డివిజన్ (శుభ తెలంగాణ) మహబూబాబాద్ జిల్లా పరిధిలో షీ టీమ్ బృందాలు అధికారుల పర్యవేక్షణ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా పని చేస్తున్నాయని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ చంద్ర మోహన్ గారు తెలిపారు
కళాశాలలు, పాఠశాలల్లో చదివే విద్యార్థినులు, మహిళలకు భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్ లు ఆకతాయిలు ఆగడాలకు అడ్డుకట్టు వెస్తునాయని ఆయన అన్నారు.
రద్దీ ప్రాంతాలు, బస్టాండ్లు, విద్యాసంస్థల , దేవాలయాలుపరిసర ప్రాంతాల్లో షీ టీమ్ పోలీసులు మఫ్టీలో ఉంటూ ఆకతాయిలకు చెక్ పెడుతున్నారు.
మహబూబాబాద్,తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలలో షీ టీం పోలీసులు ఆ శాఖ పనితీరుపై బస్ స్టాండ్,రైల్వే స్టేషన్,ముఖ్య కుడలులో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు.
ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో పోటీపడి పనిచేస్తున్నారని తాము పనిచేస్తున్న రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్నారని, అలాంటి వారికి షి టీమ్స్ ఎల్లపుడు అండగా నిలుస్తూ దైర్యన్ని ఇస్తాయన్నరు.
అవగాహన కార్యక్ర మాలు పెంచడం ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంత మహిళలు, విద్యార్థినులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ధైర్యంగా ముందుకు వస్తారని షీ-టీమ్ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు ప్రజల ఆదరణ పొందుతున్నాయి అన్నారు.
తమకు వచ్చిన ఫిర్యాదులను స్వీకరిస్తూ ఆకతాయిల ఆగ డాలను వీడియో రికార్డ్ చేయడంతో పాటు కొన్ని సందర్భాల్లో కేసులు సైతం నమోదు చేస్తున్నారన్నారు.
ఆకతాయిలు వెంటపడి వేధించడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తే 100, 112,తో పాటు 7901142009,8712656935వాట్సప్ నంబర్ లో సంప్రదించాలని , ఉన్నచోట నుండి ఫిర్యాదు చేయడానికి qr.tspolice.gov.in వెబ్సైట్లోకి లాగిన్ అవ్వడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

బస్టాండ్, పాఠశాలలు. కళాశాలలు వద్ద మహిళ లను వేధించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం జిల్లా పరిధిలోని పోలీసు స్టేషన్ లలో మహిళల రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పాఠశాలలు, కళాశాలల వద్ద షీ-టీమ్ ఫోన్ నంబర్లు తెలిసేలా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఆకతాయిల వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు నిర్భయంగా ముందుకు రావాలి. వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు.
2023 ఆగస్ట్ నెలలో మహబూబాబాద్ జిల్లా పరిధిలో షి టీమ్స్ వారి వివరాలు...
షి టీమ్స్ బృందం ౨ 1
అవగాహన కార్యక్రమాలు - 12
షి టీమ్ సభ్యులు ఇప్పటి వరకు సందర్శించిన ప్రాంతాలు ౨-45
రిజిస్టర్ చేయించిన కేసులు9
రెడ్ హ్యాండెడ్ కేసులు-8.
కౌన్సిలింగ్ చేసినవి-13.
మహబూబాబాద్ జిల్లా లో జరిగిన కొన్ని సంఘటనలను చూసినట్లయితే
లి జిల్లాలోని తొర్రూరు సబ్ డివిజన్లో ఒక గ్రామంలో ఒక స్కూల్ విద్యార్థి అయిన మైనర్ బాలికను తనకు పరిచయం ఉన్న ఒక వ్యక్తి వెంటపడి వేదించగా అమ్మాయి వ్యతిరేకించడంతో అబ్బాయి తన కుటుంబ సభ్యుల పై దాడి చేయగా అట్టి వ్యక్తిపై కేసు రిజిస్టర్ చేయించడం జరిగింది. తర్వాత ఆ గ్రామంలో మరల ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండటానికి అవగాహన కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది.
లిజిల్లా కేంద్రంలో ఒక కాలేజీలో చదువుతున్న విద్యార్థిని తను రోజు కాలేజీకి వెళ్లి వచ్చే క్రమంలో పరిచయమైన ఆటో డ్రైవర్ తనను ట్రాప్ చేయగా అట్టి వ్యక్తిపై కేసు రిజిస్టర్ చేయించడం జరిగింది.
లిజిల్లాలోని ఒక మండలంలో ఒక వివాహిత మహిళ యొక్క ఫోటోలను వారి బంధువు ఒకతను మార్ఫింగ్ చేసి తన కుటుంబ సభ్యులకు పంపి ఇబ్బంది పెట్టగా సదరు వ్యక్తిని గుర్తించి కేసు రిజిస్టర్ చేయించడం జరిగింది.
లిజిల్లాలో ఒక కాలేజీ విద్యార్థి ని నీ తన దూరం బంధువు



అయిన ఒక వ్యక్తి వెంటపడి కాలేజీకి వచ్చి ఇబ్బంది పెట్ట గా అట్టి వ్యక్తిపై కేసు రిజిస్టర్ చేయించడం జరిగింది.
లిబస్టాండ్ ఏరియాలలో విద్యార్థినులను ఈవిటీజింగ్ చేస్తుండగా వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కౌన్సిలింగ్ చేయడం, కొన్ని సందర్భాల్లో కేసులు చేయించడం కూడా జరిగింది.
లిజిల్లా కేంద్రంలోని కొన్ని ఏరియాలలో, సినిమా థియేటర్ పరిసర ప్రాంతా లలో ఉండే యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి మత్తుకు బానిస అవు తున్నారు. చదువుకోవాల్సిన వయసులో మైనర్లు ఈ విధంగా దొంగతనాలకు పాల్పడడం, పదార్థాలకు బానిసవ్వడం, మహిళలపై వేధింపులకు పాల్పడటానికి వెనుకాడటం లేదు. ఇటువంటి వాటి గురించి కాలేజీలు, హాస్టల్ లు , గ్రామాలలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

## దళిత బంధు కొందరికి వద్దు అందరికీ ఇవ్వండి




(శుభ తెలంగాణ) కంగ్టి మండల కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ కూడలి వద్ద జంగి కే గ్రామానికి సంబంధించిన దళిత కుటుంబాలు ధర్నా చేయడం జరిగింది ధర్నాలో దళిత మహిళలు మాట్లాడుతూ దళిత బంధు విషయంలో మాకు అన్యాయం జరిగిందని, దళిత బంద్ సర్పంచ్ ఎంపీటీసీ చుట్టూ ఉన్న వాళ్లకే దళిత బంధిస్తున్నారని వారు, దళిత బంధు అర్హులైన వారికి ఇవ్వాలని ఇప్పుడు వచ్చినటువంటి ధర్నాలో పాల్గొన్నటువంటి కుటుంబాలు ఇప్పటికి గుడిసెలోనే బతుకుతున్నారని ఇలాంటి వారికి దళిత బంధు ఇవ్వకుండా ఉన్నవాళ్లకి సర్పంచ్ ఎంపీటీసీ చుట్టూ తిరిగే వాళ్లకే దళిత బంధిస్తున్నారని వారు వాపోయారు, ఎవరికైతే ఇస్తున్నారో వచ్చే ఎన్నికల్లో వాళ్ళ ఇంటికి పోయి ఓట్లు అడగాలని అన్నారు, దళిత బంధు ఇవ్వని వారికి ఓట్లు అడిగితే చీపురు కట్టతో తరిమికొడతామని అన్నారు, కెసిఆర్ ప్రభుత్వానికి కాలం మూడిందని ఇక్కడున్న ఎమ్మెల్యే కూడా ఉందని వాళ్ల ఓడిపోవడానికి ఇలాంటి పనులు చేస్తున్నారని వారు అన్నారు ఒక గ్రామంలో 30 కుటుంబం ఉంటే మూడు కుటుంబాలకు ఇచ్చి మిగతా 27 కుటుంబాలకు దూరం చేసుకుంటున్నారని దళిత మహిళలు అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని మాకు తగిన న్యాయం చేయాలని వారు కోరారు కార్యక్రమంలో దళిత నాయకులు మహిళలు పాల్గొన్నారు,

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన

పి ఆర్ టి యు టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో



నర్సింహులపేట, (శుభ తెలంగాణ) నర్సింహుల పేట మండల శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 రోజు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ అధ్యక్షతన స్థానిక తహసిల్దార్
%+%. వివేక్ కి మెమోరండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నట్టే శేఖర్, కార్యవర్గ సభ్యులు వి ప్రసాద్, %ా%.సీనయ్య, రాజేష్, విజయ్ కుమార్ లు పాల్గొని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తొర్రూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రజలకు తెలియ జేయునది ఏమనగా...?

(శుభ తెలంగాణ) గొడవలు వద్దు-రాజీలు ముద్దు ౨- వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవిత కాలం కొనసాగుతాయి...ఒక వేల ఇంతటితో కలిసుంటాము అని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయిు మీరే తేల్చు కో%శీ%డి వివాదాలు కావాలా...? రాజీలు కావాలా...? :- లిమీ ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ తేదీ.01-09-203 నుండి 09-09-2023 వ తారీఖు వరకు %జీఖీజవీ% తొర్రూర్ కోర్టులో "నేషనల్ లోక్ అదాలత్" ఉంది కాబట్టి ... మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయ బడును..
1. యాక్సిడెంట్ కేసులు
2.కొట్టుకున్న కేసులు
3.చీటింగ్ కేసుల
కు సంబంధించిన కేసులు
6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు
7.చిన్నచిన్న దొంగ తనం కేసులు, మరియు ఇతర రాజీ పడ దగు కేసులు, మొదలైనవి...
ఈ నేషనల్ లోకదాలత్ లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చు, కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు.. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని %జీఖీజవీ% తొర్రూర్ కోర్ట్ కు రావాలి.
ఇట్లు...
తొర్రూర్ పోలీసులు
సత్యనారాయణ
తొర్రూర్
8712656980
జగదీష్, తొర్రూర్
8712656982, 8712656983
. సతీష్
9912890191

## సీపీఎస్ ను రద్దు చేయాలి



- జాక్టో జిల్లా చైర్మన్ కొరవి సుధాకరా చారి

తొర్రూర్ డివిజన్ (శుభ తెలంగాణ) ఉపాధ్యాయ, ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జాక్టో చైర్మన్ కొరవి సుధాకరాచారి డిమాండ్ చేశారు.
సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ జాక్టో ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జాక్టో జిల్లా చైర్మన్ కొరివి సుధాకరాచారి మాట్లాడుతూ.... ప్రభుత్వ ఉద్యోగికి పెన్షన్ పొందే హక్కు రాజ్యాంగం కల్పించిందని సిపిఎస్ విధానంతో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సిపిఎస్ విధానానికి రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. 2003 డీఎస్సీ వారికి న్యాయం చేయాలన్నారు ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీ వేసి ఐ ఆర్ ను ప్రకటించాలన్నారు. పండిత్, పీఈటిలకు పదోన్నతులు కల్పించాలన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు త్వరగా చేపట్టాలన్నారు. టీచర్ల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం మహబూబాబాద్ కు తరలి వెళ్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించినట్లు సుధాకరాచారి తెలిపారు.
కార్యక్రమంలో నాయకులు చంద్రప్రకాష్ , గుంటుక యాకయ్య , సుధాకర్ , ప్రభాకర్ రావు ,శకుంతల, యాకూబ్ రెడ్డి, ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదద్ హైటెక్స్ లో స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు ఉత్సవాలలో పాల్గొన్న

- తొర్రూర్ మండల జడ్పిటిసి జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్
- మండల పరిషత్ అధ్యక్షులు తూర్పాటి చిన్న అంజయ్య

తొర్రూర్ డివిజన్ (శుభ తెలంగాణ) రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వ%శీ%లో ప్రభుత్వ%శీ% సంవత్సరంపాటు లిస్వతంత్ర భారత వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించింది భారత స్వాతంత్రోద్యమంలో మహాత్మా గాంధీ మరియు అనేక మంది త్యాగదనుల పోరాట%శీ% ఫలితంగా బ్రిటిష్ పాలకుల్ని పారద్రోలి స్వాతంత్రాన్ని సాధించుకున్నాం.
త్యాగదనుల ప్రాముఖ్యతను వారి పోరాట పటిమను ఈ తరం విద్యార్థులకు, యువతరాన్ని చైతన్య ప్రభుత్వం జరిగింది, అందులో భాగంగా జాతీయ జెండా త్రివర్ణ పతాకం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రతి ఇంట జెండా ఎగుర వేయడం జరిగింది, అనేక సాంస్కృతిక



కార్యక్రమాల్ని నిర్వహించి కనిపిస్తూ చాటిచెప్పింది. భారతదేశంలో ఏ రాష్ట్రం ప్రభుత్వం నిర్వహించని విధంగా మన తెలంగాణ ప్రభుత్వం నిర్వహించడం ప్రత్యేకమైనదిగా పేర్కొన్నారు.

## కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా ఎండి షరీఫ్



తొర్రూర్ డివిజన్ (శుభ తెలంగాణ) తొర్రూర్ ర్ మండలం ఖానాపురం గ్రామానికి చెందిన మహమ్మద్ షరీఫ్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ శుక్రవారం స్థానిక క్యాంప్ ఆఫీసులో పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి నియామక పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ మైనార్టీ నాయకుడిగా ఎన్నో సేవలు అందిస్తున్న షరీఫ్ సేవలను గుర్తించి పార్టీ అధినాయకత్వం అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు అనంతరం షరీఫ్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పార్టీలో ఉంటూ చేస్తున్న సేవలను గుర్తించి మండల అధ్యక్షుడు బాధ్యత అప్పగించిన పార్టీ అధినాయకత్వానికి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి గారికి, మండల పార్టీ అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి గారికి, సీనియర్ నాయకులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి కోసం ఆర్నిస్టిక్ విష్ చేస్తానని కాంగ్రెస్ పార్టీని అధికారులను తీసుకురావడానికి పాటుపడతానన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, జిల్లా నాయకులు మేకల కుమార్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుంచు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వివోఏ ల జీతాల పెంపు హర్షనీయం

సీఎం కేసీఆర్ మంత్రి ఎర్రబెల్లి చిత్రపటాలకు పాలాభిషేకం



(శుభ తెలంగాణ) రాష్ట్రంలోని మహిళా సంఘాల సహాయకుల వివోఏ లకు రక్షాబంధన్ కానుకగా వేతనాల పెంపు చేయడంపై మండలంలోని పలు గ్రామాల వివోఏలు సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుల చిత్రపటాలకు శు క్రవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వివోఏల సంఘం అధ్యక్షుడు సనికినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాఖీ పండుగ కానుకగా విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ల కు జీతాల పెంపు చేయడం హర్షనీయమన్నారు. జీతాల పెంపుకు కృషిచేసిన మంత్రి దయాకర్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఉపేందర్,వివోఏ ల సంఘం ప్రధాన కార్యదర్శి అనుమాండ్ల మంజుల,కోశాధికారి ఎస్.కె సక్కిన, ఉపాధ్యక్షులు ఈదునూరి రవీందర్, ఓబి లు మమత, సంధ్య, రమ, రజిత, సువర్ణ, రజిత, సుమలత, దర్గన్న, నెహ్రూ, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురవుతున్న 59 కెనాల్.



- తక్షణమే అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.
- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుంచూ సంతోష్,
- సి వై ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ బాబు.

తొర్రూర్ డివిజన్ (శుభ తెలంగాణ) తొర్రూరు మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్నటువంటి వెలకట్ట శివారు బృందావన్ రెస్టారెంట్ నుండి శ్రీనివాస్ గార్డెన్స్ వెనకవైపు,%ూ=% స్కూల్ పక్కవైపు నుండి వస్తున్న 59 కెనాల్ పై కంచె తిప్పుతున్న భూకబ్జాదారులపై తక్షణమే విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ బాబు నీటిపారుదల కార్యాలయంలో అటెండర్ రాజేశ్వరికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువలు రోజురోజుకీ కబ్జాకు గురవుతున్న అధికారుల పర్యవేక్షణ మాత్రం శూన్యంగా మారిందని అన్నారు. కెనాల్పై కంచెను తిప్పిన వారిపై విచారణ జరిపే తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు అన్నారు. ఒకవేళ పాఠశాల విద్యార్థుల శ్రేయస్సు కొరకే అయితే వారి భూమి నుండి మాత్రమే కంచెను తిప్పుకోవాలని కెనాల్ పై తిప్పటం ఏంటిదని వారు అన్నారు. ఇలా మెల్లమెల్లగా కెనాల్ నీ పూడ్చి కబ్జా చేసే దిశగా కబ్జాదారుల ప్రయత్నిస్తున్నారని అన్నారు.

# సహచర వర్కింగ్ జర్నలిస్టుకు ఆర్థిక చేయూత.

- ప్రభుత్వం ఇకనైనా ఆలోచించి వర్కింగ్ జర్నలిస్టులకు అన్నివిధాలా చేయూత అందించాలి
- తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు



**తొర్రూర్ డివిజన్ (శుభ తెలంగాణ)** తొర్రూరు డివిజన్ కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్టుగా కొనసాగుతున్న (క్రైమ్ న్యూస్ రిపోర్టర్) రెడ్డబోయిన దిలీప్ ఆరోగ్యపరంగా "జాండీస్" ఎక్కువ కావడంతో గత మూడు నెలల నుండి మెడిసిన్ వాడుతూ ఆర్థికపరంగా వెనుకబడి ఉండడంతో తోటి వర్కింగ్ జర్నలిస్టు మిత్రులు ఎవరికి తోచిన సహాయం వారు అందజేయగా శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్ర%శీ%లోని విశ్రాంతి భవనంలో రెడ్డబోయిన దిలీప్ కు తోటి సహచర జర్నలిస్టులు ఆర్థికచేయుత అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలలో ఉన్న తోటి జర్నలిస్టు మిత్రులకు అండగా ఉండి సహకారం అందించాలని అన్నారు. జీతాలు లేకుండా కొనసాగించే వృత్తి జర్నలిజ%శీ% వృత్తి అలాంటి జర్నలిస్టులకు ప్రభుత్వాలు ఆదుకునేది పోయి వార్తలు రాసే జర్నలిస్టుల పైననే అక్రమ కేసులు బనాయిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక చేయూతనందించిన వారిలో కొమ్మనబోయిన యాకయ్య, చేను రామకృష్ణ, పస్తం సాంబ, దుర్సోజు వీరాంజనేయులు, అంకం సురేష్, పూర్ణ చందర్, అమీర్, వేర్పుల మహేష్, బాణాల బిక్షపతి, పొడగంటి శేఖర్, కటకం రమేష్, కొమ్ము దేవేందర్, ఉడుగులు ఐలయ్య, పున్నం సారయ్య, బూరుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో ఆల్ టైం రికార్డ్ సాధించిన తొర్రూరు డిపో!!. రాష్ట్రంలోనే ఆరవ స్థానంలో నిలిచిన తొర్రూరు డిపో



**తొర్రూర్ డివిజన్ (శుభ తెలంగాణ)** రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) తొర్రూరు డిపో చరిత్రలోనే సరికొత్త రికార్డులను నమోదైనట్లు డిపో మేనేజర్ పరిమళ తెలిపారు. నిన్న ఒక్క రోజే రూ.29441 లక్ష రాబడి సంస్థకు వచ్చిందని చెప్పారు. ఆర్టీసీ చరిత్రలో ఇదే ఆల్ టైం రికార్డు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో డ్రైవర్లకు, కండక్టర్లకు, సిబ్బందికి స్వీట్లు పంచారు. ఈ రాఖీ పౌర్ణమి నాడు రికార్డు స్థాయిలో లక్షల మంది టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఒక్క రోజులో ఇంత పెద్ద ఎత్తున ప్రయాణించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఆక్యుపెన్సీ రేషియా ఓఆర్ విషయానికి వస్తే..
రాష్ట్రంలోనే ఆరవ స్థానంలో ఓఆర్ నమోదైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు,
ఎస్ టి ఐ రజిత రెడ్డి ఏడీసీలు ఆర్ఎస్ కుమార్ కె.వి.రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమర యోధుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి...

**(శుభ తెలంగాణ)** ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా ఈ రోజు తొర్రూర్ లో బిజెపి ఆధ్వర్యంలో మేరా మిట్టి-మేరా ధేశ్ కార్యక్రమం స్థానిక పాటిమీద హనుమాన్ దేవాలయం వద్ద ప్రారంభం చేసి పవిత్ర మట్టి సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య మాట్లాడుతూ ప్రధాని మోడీ గారి పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ప్రతీ గ్రామం,పట్టణం లో పవిత్ర స్థలం నుంచి గానీ,అమరవీరుల ఇంటి నుంచి గానీ మట్టి సేకరించి డిల్లీ లో కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమర యోధుల స్మారకం గా నిర్మిస్తున్న అమృత వనం లో భాగస్వామ్యం చేయడం జరుగుతుంది అని తెలిపారు.ఆనాటి పోరాట యోధుల వీరత్వాన్ని, పోరాట స్పూర్తిని,ధేశ భక్తిని నేటి తరానికి అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.భారతమాత విముక్తి పోరాటం లో ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బలిదానం చేస్తే నేటి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అని తెలిపారు.నాటి అమరుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, ఎస్సీ మోర్చా మహా బాద్ పార్లమెంట్ ఇంఛార్జి అలిసేరి రవిబాబు,జిల్లా నాయకులు మంగళపల్లి యాకయ్య, బొమ్మనబోయిన కుమార్,రాయపురం రాజుకు మార్,సిహెచ్.విజయ్ కుమార్,గంధం రాజు, నూకల నవీన్,పప్పుశెట్టి సంతోష్, క్రాంతి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.





# కామ్రేడ్ జేమ్స్ మహోన్నతమైన వ్యక్తి

- ప్రథమవర్ధంతి సభలో వ్యక్తం చేసిన ప్రజాసంఘాల నేతలు.

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (శుభ తెలంగాణ)** సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటీ కార్యదర్శి, ఇఫ్టూ జాతీయ నాయకుడు కామ్రేడ్ కదిరికోట జేమ్స్ గోదావరిలోయ ప్రతిఘటన పోరాట నిర్మాత కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి లైనులో చివరివరకు రాజులేని పోరాటాలు చేసిన మహోన్నతమైన వ్యక్తి అని భహుజనసత్త రాష్ట్ర అధ్యక్షుడు బండకింది సింరాయగౌడ్ కొనియాడారు. 2023, సెప్టెంబర్-1 నుండి 6 వరకు జిల్లాల వారిగా సభలు సమావేశాలు నిర్వహించాలని సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో బాగంగా శుక్రవారం రోజు స్థానిక మా గ్రుహలక్ష్మీ సేవా సమితి కార్యాలయం, వెంకటేశ్వర కాలనీ, బాలాజీనగర్, మేడ్చల్ లో కామ్రేడ్ జేమ్స్ కు ఘనమైన విప్లవ నివాళులు అర్పించారు. పీఓడబ్ల్యూ(విముక్తి) హైదరాబాద్ జంటనగరాల కన్వీనర్ ఎం.పుణ్యవతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇఫ్టూ జాతీయ కార్యదర్శి షేక్ షావలి, బీసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వద్దెర నర్సన్న, తెలంగాణ వికలాంగుల ఐక్య వేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు మబ్బు బాలు మరియు మమత, ప్రియాంక, నాగమణి, యమునా, శ్రీనివాస్ గౌడ్ తధితరులు పాల్గొని జేమ్స్ కు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. కామ్రేడ్ జేమ్స్ దళిత భహుజన ప్రజా ఉద్యమాలతోపాటు విప్లవ ప్రతిగటనోద్యమానికి అవిరాళంగా క్రుషి చేసిన వ్యక్తి అని అన్నారు. కామ్రేడ్ జేమ్స్ మరణం పార్టీకి, విప్లవ ప్రజానీకానికి తీరని లోటు అని గుర్తుచేశారు. 2022, సెప్టెంబర్-7, కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరులో గుండెపోటుకు గురై సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంలో ఈనెల 7 వ తారీకున పార్టీ కార్యాలయం నందు ఎమ్మిగనూరులో జరిగే ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయవలసిందిగా ప్రజలకు, విప్లవాభిమానులకు విజ్ఞప్తి చేశారు. కామ్రేడ్ జేమ్స్ కు సంతాప సూచికంగా రెండు నిముషాలు మౌనం పాటించి, జేమ్స్ ఆశయాలను కొనసాగించడానికి ప్రతినభూనాలని కోరారు.



# అరూరు గ్రామంలో యువజన కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక..

- కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి
- వెలిమినేటి సురేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు



**వలిగొండ (శుభ తెలంగాణ)** వలిగొండ మండలం అరూరు గ్రామంలో వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీలో ఎన్నికైన వారు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డల మల్లేష్ గ్రామ శాఖ అధ్యక్షునిగా రేఖ మచ్చ గిరి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర సాయి గౌడ్, ఉపాధ్యక్షులు మాటూరు సాయి గౌడ్, వాకిటి దీక్షిత్ రెడ్డి, జినకల రాజు, కొల్లూరు వినోద్, జనరల్ సెక్రటరీ పోలేపాక మహేష్ ,ననుబాల నవీన్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ బుర్ర శ్రీకర్, కోశాధికారి బోగారం గణేష్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, అధ్యక్షులు వేముల ఎట్టయ్య ఉపాధ్యక్షులు జినుకల మల్లేష్ యాదవ్ ,బండారు మహిపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పరమేష్ కసిర బోయిన లింగయ్య యాదవ్ కసరబోయిన మచ్చ గిరి యాదవ్ బండారు చిన్న నరసింహారెడ్డి, చిలకమర్రి కనకాచారి, మేడుదల నరేష్ ,యాదవ్ పందిరి సంపత్ కొడితల కరుణాకర్ చిలకమర్రి ఉపేందర్, పోలేపాక నరసింహ, వేముల నరసింహ తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేదించాలి - బాబు మహాజన్

**(శుభ తెలంగాణ)** అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఉన్న గురుకుల పాఠశాలలో అన్నపూర్ణ ఫౌండేషన్ వారి అధ్వర్యంలో నీట్, ఐఐటి, ఎంసెట్ పుస్తకాలను మరియు మహనీయుల జీవితచరిత్ర, కాంపిటేటివ్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబు మహాజన్ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం, మరియు సమాజ శ్రేయస్సు కోసం, విద్యార్థులు చైతన్యం పరచడం కోసం మునుముందు ఎన్నో రకాలైన పుస్తకాలను అందజేయడంలో ముందుగా ఉంటామని తెలియజేస్తూ గురుకుల విద్యార్థులు ఉన్నతంగా చదివి జీవితాలను గొప్పగా తీర్చిదిద్దు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ రూప,బుర్రు అనిల్ కుమార్,బాలేంల అరవింద్,బండి నరేష్, ఆసర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్బీనగర్ నియోజకవర్గం సిపిఐ కన్వీనర్ గా సామిడి శేఖర్ రెడ్డి ఎన్నిక..



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 01 (శుభ తెలంగాణ)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం బండ్లగూడ నవ చేతన బిల్డింగ్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా సిపిఐ పార్టీ రాష్ట్ర రథసారథి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి హాజరైన కార్యక్రమానికి సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆస్తులను అన్నింటినీ కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేస్తూ మతం పేరుతో దేశ ప్రజలు ఐక్యతను విచ్చిన్నం చేస్తూ యూనిఫాం సివిల్ కోడ్ ను బలవంతంగా ప్రజల నెత్తిన రుద్దాలని చూస్తే సిపిఐ గా మిలిటేంటు పోరాటాలు చేస్తూ బిజెపి నా మళ్ళీ అధికారంలోకి రాకుండా ప్రజలను చైతన్య పరుస్తూ లౌకిక ప్రజాస్వామ్యం కాపాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారుఅలాగే రాష్ట్రంలో కేసిఆర్ మునుగోడులో వామపక్షాల బలంతో నేగ్గి వాపు నీ బలుపు అనుకోని కమ్యూనిస్టులను మోసం చేసిన కేసిఆర్ కు కమ్యూనిస్టుల దెబ్బ ఏందో రుచి చూపిస్తా మని అలాగే ఏల్బినగర్ నియోజకవర్గంలో గెలుపోటములు నిర్ధారణ చేసే శక్తిగా మేము ఉన్నామన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య కమిటీని ప్రకటించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ గా సామిడి శేఖర్ రెడ్డి, కో కన్వీనర్లుగా బాతరాజు నరసింహ్, రాంనారాయణ ని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి డిజి.సాయిలు గౌడ్, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, రాష్ట్ర సమితి సభ్యులు జి.దామోదర్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. ప్రవిణ్ కుమార్ గౌడ్, ఏ.ఐ.వైఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధర్మేంద్ర పార్టీ శ్రేణులు బోడ్డుపల్లిక్రిష్ణ, లక్ష్మణాచారి, సక్రునాయక్, సుబద్ర తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను ఎవరికి వారే తొలగించుకోవాలి.

- మున్సిపల్ కమిషనర్ పి సరస్వతి.



**(శుభ తెలంగాణ)** రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ పి సరస్వతి అన్నారు శుక్రవారం కమిషనర్ శానిటేషన్ పర్యవేక్షణ చేశారు..తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని మెయిన్ రోడ్డు, అన్నారం రోడ్డు, హరిపిరాల రోడ్డు, మహబుబబాద్ రోడ్డు, కంటాయపాలెం రోడ్డు, వ్యాపారస్తులందరూ రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. పాధాచార్లకు వాహనదారులకు ఇబ్బందిగా ఉండడంవల్ల వ్యాపారాలు అడ్వర్టైజ్మెంట్ బోర్డ్స్ తమకు తామే తొలగించుకోవాలని లేనియెడల మున్సిపాలిటీ సిబ్బందిచే తొలగించుచు జరిమానా విధించబడును.మున్సిపాలిటీ చెత్త బండి మీ ఇంటి ముందుకు వచ్చినప్పుడు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసినట్లయితే జరిమానా విధించబడుతుందన్నారు. వ్యాపారస్తులు చెత్తను డస్టిన్ లో మాత్రమే వేయాలని, రోడ్ పైన వేస్తే సంబందించిన వారికీ జరిమానా విధించబడును. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీకాంత్ వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తి దారుల సేవా సొసైటీ ప్రారంభం



**(శుభ తెలంగాణ)** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో శ్రీ గట్టు ముసలమ్మ తల్లి రైతు ఉత్పత్తిదారుల సేవ సొసైటీ కార్యాలయాన్ని బయ్యారం స్థానిక రైతు పుట్టగుంట సత్యనారాయణ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభోత్సవం చేయడం జరిగింది ఈ సొసైటీని ఉద్దేశించి సొసైటీ సీఈఓ గుగులోత్ దేనీయ మాట్లాడుతూ రైతులకు ఈ సొసైటీ లో సభ్యులుగా చేరి అన్ని రకాలుగా రైతులకు ఉపాయోగ పడుతుంది అన్నారు ఈ కార్యక్రమం లో సొసైటీ డైరెక్టర్స్ బీజ్జా కనకయ్య, సోలం శ్రీలత, తురస మల్లయ్య, భూక్యా సీత్యా, కేద్దాస్ లక్ష్మి,, పాయం వీరాస్వామి, చింత నారాయణ, సర్నపాక ప్రసాద్, చందా వెంకన్న, బంగారు వీరన్న మరియు రైతులు వాసిరెడ్డి సుధీర్, యార్లగడ్డ పట్టయ్య,తిరుమల రంగారెడ్డి, గుండ్ల దాసూ, కోళ్ల వెంకటేష్ రావు, నద్దునూరి లింగయ్య, గంద్రాతి సత్యనారాయణ రెడ్డి,నాయిని శ్రీనివాస్ రెడ్డి, బాబు సార్,బందెలా కళింగరెడ్డి, రామగిరి బిక్షం, చాపల కృష్ణారెడ్డి, బస్వ వెంకన్న,సంకు సత్తిరెడ్డి, మేకల రాజు, నాయిని ఇంద్రరెడ్డి పాల్గొన్నారు,

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
శనివారం | మేడ్చల్
2 సెప్టెంబర్ 2023
www.subhatelangana.in



## డాక్టర్ జహీదా బేగం కు ప్రపంచ అత్యున్నత గిన్నిస్ రికార్డులో చోటు..




**ఎల్బీనగర్, (శుభ తెలంగాణ)** గిన్నిస్ రికార్డులో చోటు సంపాదించిన హయత్ నగర్ అధ్యాపకురాలు హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగాధికారిణి ఎన్ఎస్ఎస్ అధికారినిగా రాచకొండ మార్గదర్శక్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జహీదా బేగం కు ప్రపంచ అత్యున్నత గిన్నిస్ రికార్డులో చోటు లభించింది. ప్రపంచంలోనే అతిపెద్ద గ్రంథము తమిళనాడులోని ఇఎస్ఎన్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో గిన్నిస్ రికార్డుకై ఒక లక్ష 100 పేజీల ప్రపంచంలోనే అతి పెద్ద గ్రంథం రూపొందించడం జరిగింది. మన తెలంగాణలోని హయత్ నగర్ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్న జహీదా బేగం ప్రపంచ అతిపెద్ద గ్రంథంలో ఎడిటర్ గా 200 ఆర్టికల్స్ షీ ఫర్ హర్ సెల్ఫ్ అనే పుస్తక రచయిత గా ఈ ప్రపంచ అతిపెద్ద గ్రంథంలో భాగస్తులైనారు అందుకుగాను డాక్టర్ జహీదా బేగం కు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నుండి ప్రత్యేకంగా ప్రశంసాపత్రము గిన్నిస్ రికార్డ్ అఫీషియల్ సర్టిఫికెట్ ను 28 ఆగస్టు 2023న చెన్నైలో హోటల్ తురియాలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ విజయం దేశానికే గర్వకారణం అని అలాగే తెలంగాణ రాష్ట్రం తరపున ప్రభుత్వ కళాశాల హయత్ నగర్ తరపున అతి పెద్ద రికార్డు అని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే జ్యోత్స్న ప్రభ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాస్ రెడ్డి, ఐక్యుఎసి ఇంచార్జ్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారుకి, డాక్టర్ కే సురేష్, డాక్టర్ రవీందర్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, డివి రావు, డాక్టర్ సునీత, డాక్టర్ శంకర్, హృదయ రాజు, డాక్టర్ ధనరాజ్, డాక్టర్ నాగేంద్ర, చెన్నాజి, మల్లేశం, డాక్టర్ మంజు, డాక్టర్ గీత నాయక్, రమాదేవి, ప్రవీణ్ కృష్ణమోహన్, డాక్టర్ ఏలేందర్, డాక్టర్ ఆదాము సరస్వతి, అధ్యాపకులు సుధాకర్ ఉదయ్ నాయక్, అధ్యాపకేతరులు, విద్యార్థిని, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఇద్దరు విద్యార్థినీలు జిల్లా స్థాయి కబడ్డీ కి ఎంపిక..

- కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ నాగజ్యోతి..



**ఎల్బీనగర్, (శుభ తెలంగాణ)** ఎస్ఇఎఫ్ఐ 67 వ నేషనల్ స్కూల్ గేమ్స్ సరూర్నగర్ జోన్ లెవెల్ కబడ్డీ సెలక్షన్స్ అండర్ 14,17 గర్ల్స్ విభాగంలో ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని ముస్కాన్ 9వ తరగతి విద్యార్థిని సెలెక్ట్ కావడం జరిగింది. అండర్ 17 గర్ల్స్ విభాగంలో వైశాలి 9వ తరగతి విద్యార్థిని సెలెక్ట్ కావడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగజ్యోతి మాట్లాడుతూ మా విద్యార్థినీలను జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో వీరిద్దరూ పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. చదువుతోపాటు క్రీడలలో ఆసక్తి కలవారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జిల్లాస్థాయి కబడ్డీలో గెలుపొంది స్కూలుకు మంచి పేరు సంపాదించాలన్నారు. విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఈటి సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం లభిస్తుంది గుడిపాటి సైదులు.



**(శుభ తెలంగాణ)** పాఠశాల స్థాయిలో విద్యార్థులకు క్రీడలతోనే మానసికొ ల్లాసం లభిస్తుందని డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండల పరిధిలోని బాలుర గురుకుల పాఠశాలలో మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ పోటీల్లో మండలంలోని అన్ని పాఠశాలల బాల బాలికలు పాల్గొన్నారు. రెండు రోజులపాటు నిర్వహించబోయే ఈ పోటీల్లో అన్ని రకాల క్రీడా పోటీలు నిర్వహిస్తారు .ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బోయిని లింగయ్య , పాఠశాల ప్రిన్సిపల్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య , వ్యాయామ ఉపాధ్యాయులు సుభాషిని, కలమ్మ , శ్రీనివాస్, జ్యోతి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# కమ్యూనిటీ హాల్(ఫంక్షన్ హాల్) నిర్మాణం కోసం ఎమ్మెల్యేకు వినతిపత్రం

లస్కర్ గుడ ఎంపిటిసి సీక సాయి గౌడ్

**అబ్దుల్లాపూర్మెట్, (శుభ తెలంగాణ)** అబ్దుల్లాపూర్మెట్టు మండలం ఇనాంగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని అబ్దుల్లాపూర్మెట్టు చౌరస్తా, ఆర్ %ం% బి రోడ్డు పక్కన ఎన్నో ఏండ్లుగా అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్(ఫంక్షన్ హాల్) నిర్మాణం పూర్తి చేయడానికి 70లక్షల నిధులు అవసరం ఉన్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన లష్కర్ గూడ ఎంపీటీసీ సీక సాయి కుమార్ గౌడ్. ఈ కమినిటీ హాల్ (ఫంక్షన్ హాల్) పూర్తి అయితే అబ్దుల్లాపూర్మెట్టు మండలంలోని చుట్టూ పక్కన గ్రామాలలో బడుగు బలహీనవర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. అని ఎమ్మెల్యే కు ఎంపిటీసీ సీక సాయి కుమార్ గౌడ్ విన్నవించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్



సీనియర్ నాయకులు బాబురు దేవేందర్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, బాటసింగారం రైతు సహకార సంఘం చైర్మన్ లెక్కల విట్టల్ రెడ్డి, పూజారి చక్రవర్తి గౌడ్, బాబురు కృష్ణ గౌడ్, సిద్ధగోని చక్రపాణి గౌడ్, అల్లి బాలరాజ్ యాదవ్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ఎమ్మెల్యే లక్ష్యం

- రమావత్ రవీంద్ర కుమార్

**(శుభ తెలంగాణ)** చింతపల్లి మండలంలోని పీకే మల్లెపల్లి గ్రామంలో రూ.69లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యేను ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమం చింతపల్లి మండలంలో పీకే మల్లెపల్లి గ్రామంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీంద్ర కుమార్ మిషన్ భగీరథ ద్వార ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగు నీరురైతు బంధు, రైతు బీమా పథకాలు దేశానికి ఆదర్శం రైతులకు నిరంతరం 24గంటల కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదే అని ఎమ్మెల్యే చెప్పారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు నట్వ గిరిధర్,రైతు బంధుఅధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి,



స్థానిక సర్పంచ్ కొప్పుల పార్వతమ్మ అమర్ నాథ్,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గుంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రదాన కార్యదర్శి ఉజ్జయిని నరేందర్ రావు, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాస భాస్కర్, కుంభం శ్రీశైలం, కొండూరు శ్రీనివాస్,ముద్దంకృష్ణయ్య,రమావత్ మాంత్య నాయక్,కేశగోని రవీందర్ గౌడ్,మర్ల వెంకటయ్య, దండేటికార్ ప్రసాద్, బిచ్యనాయక్, తదితర నాయకులు పాల్గొన్నారు

## అమరవీరుల గౌరవార్థం మేరీ మిట్టి మేరా దేశ్

..శివర్ల. రమేష్ యాదవ్



**(శుభ తెలంగాణ)** :చింతపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, ఆధ్వర్యంలో మేరీ మిట్టి మేరాదేశ్ అనే కార్యక్రమాన్ని అమృత్ కలెశ్ అనే బిందెలలో శివాలయంలో ఉన్న మట్టిని అందులో పిడకడంత పోశారు అనంతరం బొడ్రాయి దగ్గర వున్న మట్టిని కూడ పిడకడంత పోశారు. మరియు స్థానిక సర్పంచ్ ఇంట్లో నుండి మట్టిని పిడికెడు తో అమృత్ కలశంలో పోశారు ఈ విధంగా మండల కేంద్రంలో అన్ని గ్రామాలలో కెళ్ళి మట్టిని తీసుకొని ఆ కలశంలో పోయాలని మండల అధ్యక్షులు తెలియజేశారు ఈ మట్టి దేశంలో రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరుల స్మారకార్థం దేశంలోని లక్షలాది గ్రామాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు మేరీ మిట్టి మేరా దేశ్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు, ,సముద్రాల నగేష్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, కొమిరిశెట్టి వెంకటయ్య, బొలుసాని సత్యనారాయణ, తేరేపల్లి రాములు, వీరమల్ల యాదయ్య, భాస్కర్, సోమరాజు ప్రదీప్ కుమార్, చంద్రశేఖర్, లవ, తదితరులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం

**వెల్దుర్తి (శుభ తెలంగాణ)** నేడు వెల్దుర్తి మండల యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం మండల కేంద్రములో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ కైసర్ గారు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్ అలీ,విచ్చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ డోర్ టు డోర్ క్యాంపెనింగ్ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ రాష్ట్రస్థాయిలో ముందంజలో ఉండాలని అన్నారు. యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమర్థవంతంగా పని చేయాలని వచ్చే ఎన్నికలు కాంగ్రెస్



పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేష్, తదితరులు పాల్గొన్నారు

## రాంపూర్ లో పోలింగ్ బూత్ ఏర్పాట్లకు గదుల పరిశీలన..

**(శుభ తెలంగాణ)** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్ (కలన్) గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 196,197 పోలింగ్ బూత్ గదుల వసతులను పిట్లం తహసిల్దార్ రామ్మోహన్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులు ప్రతి ఒక్కరు కూడా నూతన ఓటర్ కార్డు కోసం నమోదు చేసుకోవాలని,గ్రామంలో పోలింగ్ బూత్ లలో అన్ని వసతులు కరెక్ట్ గా ఉన్నాయా లేదా అని పరిశీలించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాంపూర్(కలన్) గ్రామ సర్పంచ్ మండడి నారాయణరెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్,అంగన్వాడి టీచర్ రాజమణి,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని పి డి ఎస్ యు.




**(శుభ తెలంగాణ)** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:...పెండింగ్ స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బయ్యారం మండల కేంద్రంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం పిడిఎస్యు జిల్లా కోశాధికారి మాట్లాడుతూ. రాష్ట్రంలో విద్యను అభ్యసిస్తున్న పేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల విద్యార్థుల కు ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు 5500 కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం గత మూడేళ్లుగా విద్యారంగం పట్ల విద్యార్థుల సంక్షేమం పట్ల తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని విద్యారంగా అభివృద్ధికి నిధులు కేటాయించడంలో సవతి తల్లి ప్రేమను చూపెడుతున్నదని విమర్శించారు తమ ఓట్ల రాజకీయాల కోసం ప్రజలకు ఎన్నికల తాయిలాలు ప్రకటించడం కోసం హుటాహుటిన లిక్కర్ షాపుల టెండర్లను ఆహ్వానించిన ప్రభుత్వం ఆ వచ్చిన ఆదాయాన్ని ఎన్నికల హామీలకు ఉపయోగిస్తున్నారని వాటిని విద్యార్థులకు బకాయిలు పడ్డ పెండింగ్ స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్లు విడుదల కు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్ లో రియంబర్స్మెంట్ విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు కె. పవన్ ,ప్రసాద్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కమలానగర్లో 33 అడుగుల మట్టి గణపతి భూమిపూజ కార్యక్రమం..

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..



**ఎల్బీనగర్, (శుభ తెలంగాణ)** ఎల్బీనగర్ నియోజకవర్గం గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కమల నగర్ నందు శ్రీ మణికంఠ అయ్యప్ప భక్త సమాజం వారు రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దాదాపు 33 అడుగుల మట్టి గణపతి భూమి పూజ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తులసి శ్రీనివాస్, అధ్యక్షులు రాజు కుమార్, ఉపాదక్షులు బాబూరావు,ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్,కోశాధికారి సిద్దార్థ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com